

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

భారతదేశం 2047 నాటికి ప్రపంచ నెంబర్ వన్ ఆర్థిక శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది. దీనిలో భాగంగానే ఇండియా, ఇండియన్స్, తెలుగూస్ అనే విజన్‌ను రూపొందించాం. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే అందుకు తగినంత పట్టుదల, కృషి ఉండాలి. ఈ క్రమంలో అనుకోని ఇబ్బందులు వచ్చాయి... అయినా నా లక్ష్య సాధన కోసం ఏ పోరాటానికైనా సిద్ధం.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**బరితెగించిన పాపాల పెద్దిరెడ్డి ముఠా**
పుంగనూరు ఘటనపై భువనేశ్వరి, లోకేష్ ఆగ్రహం
3

**భువనేశ్వరి యాత్రకు భద్రత కల్పించండి**
డీజీపీకి వర్ల రామయ్య లేఖ
3

**గగన్ యాన్ సాకారం దిశగా ఇస్రో తొలి అడుగు**
టీవీ - డీ1 ఎ హకనౌక పరీక్ష విజయవంతం
12

# జగన్ చెర నుండి రాష్ట్రాన్ని, ప్రజలను విడుదల చేయాలి

## తెదేపా విస్తృత స్థాయి సమావేశం పిలుపు




- వచ్చే ఎన్నికల్లో టార్గెట్ 160 పైన
- రానున్న 5 నెలలు పోరాటం చేయాలి
- జనసేనను కలుపుకుని పోదాం
- తప్పు చేయటమే తెలియని చంద్రబాబుపై కక్షపూరిత కుట్ర
- ప్రజలంతా భవిత కోసం ఆలోచించాలి
- పార్టీ ప్రచార, ఉద్యమ కార్యక్రమాల నిర్ధారణ

అథ:పాతాళానికి దిగజారిపోయిన నవ్యాంధ్రను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని, జగనాసుర పాలనలో నలిగిపోతున్న రాష్ట్రాన్ని, ప్రజలను ఆ చెర నుండి విడుదల చేయటానికి అకుంఠిత దీక్షతో సమష్టిగా పోరాటం చేయాలని తెదేపా నాయకులకు, శ్రేణులకు పార్టీ పిలుపునిచ్చింది. నిన్న మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృత సమావేశంలో సుదీర్ఘ చర్చ అనంతరం ఈ మేరకు పార్టీ కార్యాచరణ ప్రణాళికలను ప్రకటించారు.

- మిగతా 3లో..

### జనసేనతో పొత్తును

## అడ్డుకునే కుట్ర పట్ల జాగ్రత్త



**జైల్లో ఉన్నా రాష్ట్రం గురించి తపన పడుతున్న చంద్రబాబు**

- మంచి చేసినందుకే అరెస్టా?
- నా తల్లిపైనా కేసులు పెడతామని బెదిరించారు
- శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న ప్రజలకు ధన్యవాదాలు
- టిడిపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో భావోద్వేగానికి గురైన నారా లోకేష్

2

## జగన్‌రెడ్డి పెద్ద ఐరెన్ లెగ్

- రాష్ట్రంలో కరువు విలయతాండం-జగన్ నిర్లక్ష్యం
- కక్ష సాధింపు చర్యల్లో సైకో సిఎం
- టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి, చైతన్యరథం: జగన్‌రెడ్డి కంటే అతి పెద్ద ఐరన్ లెగ్ రాష్ట్రంలో మరొకరు లేరని, ఆయన పాలనలో రాష్ట్రం కరువుతో అల్లాడుతుందని,మొదటిసారిగా కృష్ణా డెల్టాలో సైతం పంటలు ఎండిపోతున్నాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై త్వరలోనే జనసేనతో కలిసి ఉద్యమాలు చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో వర్షాల్లేక,

- మిగతా 4లో..

## కొత్త లోకేష్ మార్కు ముద్ర

మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ సమావేశంలో వేదికపై కూర్చొని నిన్న పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తమ ప్రసంగం ద్వారా, అనంతరం అజెండా విషయాలపై చర్చను నిర్వహించిన విధానంతో ఇప్పటి వరకు పార్టీ నాయకులకు, పత్రికలవారికి, ప్రజలకు తెలియని తమలోని ఒక నూతన కోణాన్ని ఆవిష్కరించుకున్నారు.

- మిగతా 4లో..



### చంద్రబాబు త్వరలో

## బయటకు వస్తారు: లోకేష్

44 రోజులుగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో నిర్బంధంలో ఉన్న తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త్వరలో విడుదల అవుతారన్న విశ్వాసం పార్టీ నాయకుల్లో నెలకొంది. నిన్న మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృత సమావేశంలో ఈవిషయంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాజకీయ కక్షతో వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి, బెయిలు రాకుండా అడ్డుకుంటున్న నేపథ్యంలో ఆయన విడుదలపై సర్వత్రా ఆసక్తి, ఆందోళన నెలకొన్న విషయం తెలిసిందే.

- మిగతా 5లో..



## తెదేపా క్షేత్రస్థాయి కార్యక్రమాలు

3

చైతన్యరథం

# జనసేనతో పొత్తును అడ్డుకునే కుట్ర పట్ల జాగ్రత్త

## జైల్లో ఉన్నా రాష్ట్రం గురించి తపన పడుతున్న చంద్రబాబు

- మంచి చేసినందుకే అరెస్టా?
- నా తల్లిపైనా కేసులు పెడతామని బెదిరించారు
- శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న ప్రజలకు ధన్యవాదాలు
- టిడిపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో భావేద్వేగానికి గురైన నారా లోకేష్



అమరావతి, చైతన్యరథం: ఎన్నికలకు కేవలం ఐదు నెలల సమయం మాత్రమే ఉందని,టిడిపి నేతలు,కార్యకర్తలంతా ప్రతిరోజూ ప్రజలతో మమేకం కావాల్సిన అవసరం ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న నిర్బంధకాండపైన ఒకవైపు పోరాటం చేస్తూనే మరోవైపు ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నేత, కార్యకర్త ప్రతిరోజూ పార్టీ కోసం పని చేయాలని, పండుగలను,సెలవులను కూడా పక్కన పెట్టి ప్రజల మధ్యే ఉండాలని పిలుపునిచ్చారు. పిచ్చి జగన్‌రెడ్డి ఏదైతే జరగక్కూడదని భయపడ్డాడో అది జరిగిందని, టిడిపి-జనసేన కలిసి పోటీచేయాలని నిర్ణయించుకున్నాయని, అయితే ఈ పొత్తును చెడగొట్టేందు సైకో జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని, పేటీయం బ్యాచ్ చేత సోషల్ మీడియాలో దొంగ ఖాతాలు సృష్టించి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, టిడిపి శ్రేణులంతా ఈ ప్రచారం పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఓటర్ లిస్టులను జాగ్రత్తగా పరిశీలించి దొంగ ఓట్లు ఉంటే గుర్తించాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమాల అమలు కోసం జనసేనతో కలిసి ఐక్యకార్యాచరణ ఏర్పాటు చేసుకుంటామని, ఈనెల 23వ తేదీన జనసేనతో ఉమ్మడి కార్యాచరణ కమిటీ మీటింగ్ రాజమండ్రిలో జరుగుతోందని, దాని తర్వాత పక్కాకార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. శనివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత బావోద్వేగానికి గురయ్యారు. తన తండ్రిని అక్రమంగా జైల్లో పెట్టారని, తన తల్లిని అసెంబ్లీ సాక్షిగా అవమానించారని గద్గత స్వరంతో మాట్లాడారు. తన తల్లిపైన కూడా కేసులు పెడతామని బెదిరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 'మన పార్టీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారు. కలలో కూడా ఇటువంటి పరిస్థితి వస్తుంది అని ఊహించలేదు. తెలుగుదేశం పార్టీకి సంక్షోభాలు కొత్త కాదు. గతంలో ఏ కష్టం వచ్చినా మన అధినేతలు ఎన్టీఆర్, చంద్రబాబు ముందు ఉండి పోరాడేవారు. ఇందిరాగాంధీ కక్ష కట్టి ఎన్టీఆర్ ని గద్దె దింపేస్తే, తెలుగుజాతి ఏకమై తెలుగుదేశం సైన్యమై పోరాడి నెలరోజుల్లో అయనని మళ్లీ సీఎంని చేశారు. నాటి పోరాటం వేరు, నేడు మనం చేసే పోరాటం వేరు. ఇప్పుడు సైకో జగన్ అనే రాక్షసుడితో పోరాడుతున్నాం. తన కుటుంబాన్ని వదిలి ప్రజల కోసమే 45 ఏళ్లు పనిచేసిన నిస్వార్థ సేవకుడు చంద్రబాబుని వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ 43 రోజులు జైల్లో నిర్బంధించారు. అయనని ములాఖత్‌లలో కలిసినప్పుడు అయనలో నీతి-నిజాయితీతో కూడిన ధైర్యం కనిపించింది. శాంతియుతంగా పోరాడండి,అరాచకపాలనని అంతమొందించేందుకు ప్రజల్ని చైతన్యం చేయండి అని పిలుపునిచ్చారు. సైకో జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి చంద్రబాబు-పవన్ కళ్యాణ్ కలిసి పోరాడాలని నిశ్చయించుకున్నారు. టిడిపి-జనసేన కూటమి 160 సీట్లు గెలవబోతోంది. రాజకీయకక్ష సాధింపులో భాగంగా మన అధినేతను అరెస్ట్ చేసారు. మన అధినేతను అరెస్ట్ చేసి నేటితో 43రోజులు. ఈ సంక్షోభాన్ని కార్యకర్తలు, నాయకులు కలిసి ఎదుర్కొంటున్నారు. చంద్రబాబుని అరెస్టు చేస్తే టిడిపి ఆగిపోతుందనుకున్నారు. భయం మన బయోడేటాలో లేదు. నాడు ఇందిరా గాంధీని లెక్కచేయని మనం... మరుగుజ్జు జగన్‌ని లెక్క చేస్తామా? చంద్రబాబుకి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, ఇతర రాష్ట్రాల్లో ఉద్యమాలు, విదేశాల్లో కూడా ఉద్యమాలు జరుగుతున్నాయి. తెలుగుదేశంపార్టీ కార్యకర్తల పార్టీ అని మరోసారి నిరూపించారు. శాంతియుతంగా వివిధరూపాల్లో పోరాడుతున్నప్రజలు, కార్యకర్తలు, నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఒక్క ఛాన్స్ ఇస్తే మీ జీవితాలు మార్చేస్తా అంటే జగన్‌రెడ్డికి ప్రజలు 151 సీట్లు ఇచ్చారు. టిడిపి నుండి నలుగురు ఎమ్మెల్యేలను చేర్చుకున్నాడు.

అందరూ అయన కేంద్రం మెడలు వంచుతాడు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడు,ప్రజల జీవితాలు మారిపోతాయి అని అనుకున్నారు. ఒక్క రోడ్డు వెయ్యరు, ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టరు, ఒక్క కంపెనీ తీసుకురారు, కృష్ణా జలాలపై మన రాష్ట్రం హక్కు కోల్పోతుంటే పట్టించుకోరు, రైతాంగానికి సాగు నీరు ఇవ్వలేరు. కానీ సీఎం అయిన మొదటి రోజు నుండే వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ సైకో జగన్ కక్ష సాధింపు మాత్రమే ఎజెండాగా పెట్టుకొని పనిచేస్తున్నాడు. టిడిపి నేతలని అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపాడు. మనందరినీ మన నాయకుడు చంద్రబాబు కాపాడుకున్నాడు.నాపై కూడా తప్పుడు కేసులు బనాయించాడు. మనం తగ్గేదే లేదు, చంద్రబాబు ఇచ్చి కార్యాచరణ ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత. జగన్ ఎజెండా ఒక్కటే చంద్రబాబు గారిని, కుటుంబ సభ్యులను వేధించడం. ప్రజలందరికి నాయకుడుకీ, నియంతకి మధ్య తేడా తెలియాలి. 2014 లో చంద్రబాబు గారికి అధికారం ఇస్తే అయన నాయకుడిలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు. 2019 లో ఒక్క చాన్స్ ఇస్తే జగన్ కి అధికారం ఇస్తే నియంతలా రాష్ట్రాన్ని నాశనం చేసాడు, అప్పుల్లో ముంచేసాడు. రాష్ట్రానికి కియా, డిక్సన్, ఫాక్స్ కాన్ లాంటి ఎన్నో పెద్ద కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించినందుకు చంద్రబాబు గారిని నిర్బంధించారు.

పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తి చేసినందుకు, 200 పెన్షన్ 2 వేలు చేసినందుకు, సంక్షేమ పథకాలు అందించినందుకు, ఇతర రాష్ట్రాలకు ధీటుగా మనకి రాజధాని ఉండాలని కష్టపడినందుకు చంద్రబాబు గారిని నిర్బందించారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వమని చంద్రబాబు గారు పోరాడటం తప్పా ? ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యమని అడగడం నేరమా? సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం ఎందుకు అని ప్రశ్నించడం తప్పా? ఇసుక దోపిడీ, కల్తీ మద్యం గురించి మాట్లాడటం నేరమా? కేంద్రం మెడలు వంచి సాధిస్తా అన్న ప్రత్యేక హోదా ఎక్కడ అని నిలదీయడం జగన్ తట్టుకోలేకపోయాడా? షాక్ కొడుతున్న కరెంట్ బిల్లు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి అని డిమాండ్ చెయ్యడం చంద్రబాబు గారు చేసిన పెద్ద తప్పా? ప్రజలు ఆలోచించాలి.

45 ఏళ్ళు రాష్ట్రానికి సేవ చేసారు, కుటుంబం కంటే ప్రజలే ముఖ్యం అనుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు. రాష్ట్రాన్నే అయన కుటుంబం అనుకున్నారు. అందరూ బాగుండాలి అనుకున్నారు. తన కొడుకు భవిష్యత్తు గురించి బాబు ఏనాడూ ఆలోచించలేదు. ప్రజల పిల్లల భవిష్యత్తు కోసమే అహర్నిశలు శ్రమించారు. తన కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవాలని ఏ రోజూ ఆలోచించలేదు. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు పేదరికం నుండి బయటకు రావాలి అని కోరుకున్నారు. జగన్ వచ్చిన మొదటి రోజు నుండి ఏం చేసాడో గుర్తు తెచ్చుకోండి.



ప్రజా వేదిక కూల్చడంతో ఆయన పరిపాలన ప్రారంభం అయ్యింది. చంద్రబాబు గారి ఇంటి గేటుకి తాడు కట్టి బయటకి వెళ్లకుండా అడ్డుకున్నారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించే టిడిపి నాయకులపై వేల కేసులు, కార్యకర్తలపై లక్షల కేసులు బనాయించారు. ఇప్పుడు ఏకంగా చంద్రబాబు కుటుంబ సభ్యుల పైకి కూడా వచ్చారు. మహిళల్ని కూడా వదలడం లేదు. మొన్న సిఐడి నన్ను విచారణకు పిలిచి అమ్మ ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్ చూపించారు. అమె ఏ రోజైనా రాజకీయాల్లో తలదూర్చారా? ప్రమాణ స్వీకారానికి తప్ప ఎప్పుడూ ఎక్కడికి రావు. సేవా కార్యక్రమాలు తప్ప బయటకే రారు. అలాంటి మా అమ్మ భువనమ్మని అసెంబ్లీ సాక్షిగా అవమానించారు. ఇప్పుడు ఆమె పై కూడా కేసులు పెట్టి వేధించాలని చూస్తున్నారు. వైసిపి నాయకులు, మంత్రులు అమ్మని, బ్రాహ్మణి ని అవమానిస్తూ మాట్లాడుతున్నారు. చంద్రబాబు భోజనంలో విషం కలిపి పంపుతున్నారు అంటూ మాట్లాడుతున్నారు. అంటే ఎంత బరితెగించారో అర్థం చేసుకోండి. భోజనంలో విషం కలిపి పంపడం, బాబాయ్‌ని లేపేయడం, కోడికత్తి డ్రామా జగన్ డిఎన్ఏ. ప్రత్యక్ష రాజకీయాల్లోకి నేను రావాలనుకున్నప్పుడు తండ్రిగా చంద్రబాబు నాకు చెప్పింది ఒక్కటే 'కత్తితో బతికే వాడు కత్తితోనే పోతాడు' అని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయాలు చేయాలని, నీతిగా పాలన అందించాలన్నదే అయన నాకు ఇచ్చిన సందేశం. టిడిపి పాలనలో చంద్రబాబు ఒక్క చిటికేస్తే జగన్ తిరిగే వాడా? రాష్ట్రం కోసం, ప్రజల కోసం అవమానాలు భరిస్తున్నాం.

జగన్ ఒక సెల్ఫ్ గోల్ స్పెషలిస్ట్, జగన్ ఒక భస్మాసురుడు. తెలుగు రాష్ట్రాల ప్రజల నుండి, వైసిపి నాయకులు, మంత్రులు, ఢిల్లీలో వివిధ పార్టీల పెద్దల వరకూ ఎవరూ జగన్ చేస్తున్న ఆరోపణలు, పెట్టిన కేసులను నమ్మడం లేదు. చంద్రబాబు ఒక గొప్పనాయకుడు అంటున్నారు. జగన్ చేసింది ఏమి లేదు, చెప్పుకోవడానికి ఏమి లేదు అందుకే చంద్రబాబు, పవన్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడు. అదే వ్యక్తిగత విమర్శలు మేము చేస్తే మీ పరిస్థితి ఏంటి? మీ ఇంట్లో జరిగిన విషయాలు గురించి మాట్లాడితే మీరు మొఖం ఎక్కడ పెట్టుకుంటారు సైకో జగన్ ? చంద్రబాబు వ్యక్తిగతంగా పోవొద్దని మమ్మల్ని హెచ్చరిస్తుండడంతో మేము సంయమనం పాటిస్తున్నాం. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. కృష్ణా జలాల్లో వాటా కోల్పోతున్నాం, జగన్ దరిద్రానికి బ్రాండ్ అంబాసిడర్ గా మారారు. వర్షాలు లేక పంటలు ఎండి పోతున్నాయి. ప్రాజెక్టులు అన్ని ఖాళీ అవుతున్నాయి. పంటలు కాపాడాల్సిన జగన్ దోపిడీలో బిజీగా ఉన్నాడు. ఇసుక మొత్తం తమ్ముడికి రాసి ఇచ్చాడు. కల్తీ మద్యం మొత్తం మరో తమ్ముడికి ఇచ్చాడు. మైనింగ్ అంతా బంధువులే, ల్యాండ్ మాఫియా రెచ్చిపోతుంది. ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్ అండ్ కంపెనీ రాష్ట్రాన్ని దోచుకునే పనిలో బిజీగా ఉన్నాడు.విద్యుత్ ఛార్జీల బాదుడుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన మొదటి సీఎం జగన్. ఏడాదికి ప్రజల నుండి అదనంగా 11 వేల కోట్లు దోచుకుంటున్నాడు.

పేదల్ని దోచుకుంటూ జగన్ పేదలకు - పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్నాడు. రూ.550 కోట్లు పెట్టి వైజాగ్‌లో ప్యాలెస్ కట్టాడు. రూ. 25 లక్షల బాత్ టబ్, రూ. 10 లక్షల కమోడ్ ఈయన పేదవాడు అంట. లక్ష రూపాయల చెప్పులు వేసుకునే సైకో జగన్ పేదవాడట పవర్ ప్లాంట్లు, ప్యాలెస్‌లు ఉన్న జగన్ పేదవాడా? జరగబోయేది పేదలకు - దోపిడీదారులకు మధ్య యుద్ధం. ప్రతి ఇంటికి వెళ్దాం జగన్ దోపిడీ గురించి వివరిద్దాం. ప్రజా సమస్యల పై పోరాడదాం. చంద్రబాబు ఏనాడూ తప్పు చేయరు, లోకేష్ తప్పు చేసినా లోకేష్‌ని జైలుకి పంపించే బాధ్యత తీసుకుంటాననంటూ గతంలోనే ప్రకటించారు. చంద్రబాబుని ఇన్ని ములాఖత్‌లలో కలిసినా ఏనాడూ తలదించలేదు. నిజాయితీలో ఉండే ధైర్యం అది. తనది ప్రజల కోసం పోరాటం అని ఆపొద్దని చెప్పారు. శాంతియుతంగా పోరాడాలని చంద్రబాబు సూచించారు. నెల్సన్ మండేలాని జైలులో నిర్బంధించారు. అక్కడి ప్రజలకి తెలుసు ..ప్రజల కోసం పోరాడినందుకే మండేలాని అక్రమంగా నిర్బంధించారని. నెల్సన్ మండేలాలాగే చంద్రబాబు ఏ తప్పూ చేయరని జనం నమ్ముతున్నారు. బాబు రాజమహేంద్రవరం జైలు త్వరలోనే అయన బయటకి వస్తారు. చంద్రబాబు డబ్బులు సంపాదించాలంటే, రాజకీయాలు చేయక్కర్లేదు. తనకున్న తెలివితేటలు వ్యాపార, పారిశ్రామికంగా ఉపయోగిస్తే దేశంలో ఏ పారిశ్రామికవేత్తా సరిపోనంత సంపాదించగలరు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుంది. కొవ్వొత్తు పట్టుకున్నా, విజిల్ వేసినా, సంకెళ్లు వేసుకున్నా కేసు పెడుతున్నారు. రాజశేఖర్ రెడ్డితో టిడిపి రాజకీయంగా విభేదించింది, కానీ ఆయన కొడుకు అంత ఘోరంగా లేదు. సైకో జగన్ ఈ రోజు మా కుటుంబాన్ని ఇబ్బందుల పాలుజేశాడు. ఇదే దుస్థితి ప్రతి కుటుంబానికీ వస్తుంది...సైకో జగన్ రాష్ట్రమంతా ధ్వంసం చేస్తాడు. పోరాడే వాళ్లను, ప్రశ్నించే వాళ్లనూ జైల్లో వేస్తాడు.టిడిపి-జనసేన పోరాడకపోతే ...రాష్ట్రాన్ని ముక్కలు ముక్కలుగా నరికి వైసీపీ నేతలకి ఇచ్చేస్తాడు. సైకో జగన్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ప్రజల్లోకి వెళదాం, ప్రజాచైతన్యం తీసుకొద్దాం" అని నారా లోకేష్ పేర్కొన్నారు.

# తెదేపా క్షేత్రస్థాయి కార్యక్రమాలు

నిన్న మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో తెదేపా చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను నిర్ధారించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో ఒక వారం తరువాత ఆగిపోయిన 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' పథకాన్ని దసరా పండుగ అనంతరం నవంబర్ 1 నుంచి డిసెంబర్ 15 దాక 45 రోజులు చేపడతారు. ఇందులో భాగంగా వివిధ స్థాయిల్లోని పార్టీ నేతలు, శ్రేణులు ఇంటింటికి వెళ్ళి పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో వివిధ పథకాల కింద ప్రతి కుటుంబానికి లభించే లబ్ధిని వివరించి ఆ మేరకు చంద్రబాబు సంతకంతో కూడిన ఒక గ్యారంటీ బాండు ను అందిస్తారు. ఓటర్ లిస్టుల సవరణకు సంబంధించి పార్టీ చేస్తున్న ప్రస్తుత తనిఖీ, అభ్యంతరాల కార్యక్రమాలు కొనసాగు తాయి. ఈ నెల 27న ఎన్నికల సంఘం ఓటర్ల ముసాయిదా లిస్టును విడుదల చేయనున్నందున దీనికి సంబంధించిన కార్య క్రమాలను మరింత ఉధృతంగా చేపట్టాలని పార్టీ పిలుపుని చ్చింది. ఈనెల 25నుండి చంద్రబాబు సతీమణి నారా భువనే శ్వరి చంద్రగిరి నుండి 'నిజం గెలవాలి' అన్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. చంద్రబాబు అక్రమఅరెస్టును తట్టుకోలేక అకా ల మరణానికి గురైన 150మందికి పైగా బాధితుల కుటుంబా లను ఆమె పరామర్శించడంతోపాటు..చంద్రబాబుపై నమోదైన వివిధ అక్రమ కేసులకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు వివరిస్తారు. ఈ కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయా లని తెదేపా విస్తృత సమావేశం పిలుపునిచ్చింది.

**జగన్ చెర నుండి రాష్ట్రాన్ని, ప్రజలను విడుదల చేయాలి**
**తెదేపా విస్తృత సమావేశం పిలుపు**

*(మొదటి పేజీ తరువాయి)*

వచ్చే శాసనసభ ఎన్నికల్లో కనీసం 160కి పైగా స్థానాలను గెలుచుకోవటం లక్ష్యంగా నిర్ధారించారు. రాష్ట్రాన్ని ముక్కలు ముక్కలుగా చేసే దిశగా సాగుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దురాగతాన్ని నిరోధించటానికి జనసేనతో కలిసి పోటీ చేయటం అవసరమని స్పష్టం చేశారు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు లేకుండా మొదటిసారి జరిగిన విస్తృత సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, నారా లోకేష్ ప్రసంగించారు. అనంతరం బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ, ఓటర్ లిస్టుల సవరణ, నిజం గెలవాలి, సంస్థాగత నిర్మాణం విషయాలపై సుదీర్ఘంగా 600 మంది పార్టీ నాయకులు చర్చించారు.ఒచంద్రబాబు అక్రమ అరెస్టు, తదనంతర పరిణామాలు, పార్టీ చేపట్టనున్న కార్యక్రమాల గురించి చర్చ జరిగింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు.

# బరితెగించిన పాపాల పెద్దిరెడ్డి ముఠా

- పుంగనూరు ఘటనపై భువనేశ్వరి, లోకేష్ ఆగ్రహం
- టీడీపీ కార్యకర్తలకు సైకిల్ యాత్ర చేసుకునే హక్కు కూడా లేదా అని మండిపాటు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరులో శ్రీకాకుళం వాసులను చొక్కాలిప్పించిన ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ కేసులో అక్రమంగా అరెస్టయిన చంద్రబాబుకు మద్దతుగా శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు సైకిల్ యాత్రగా బయలుదేరిన టీడీపీ కార్యకర్తలపై పుంగనూరు నియోజకవర్గంలో సుగాలిమిట్ట వద్ద మంత్రి పెద్దిరెడ్డి అనుచరుడు సూరి, తదితరులు దౌర్జన్యానికి దిగి వారు వేసుకున్న పసుపు చొక్కాలు విప్పించి, సైకిళ్లకు కట్టిన టీడీపీ జెండాలు తీసేయించారు. ఈ ఘటనపై భువనేశ్వరి ఎక్స్‌లో



స్పందించారు. ప్రజలందరినీ ఈ సంఘటన నివ్వెరపరిచిందన్నారు. రాష్ట్రంలో రౌడీ రాజకీయానికి ఈ దాడి నిదర్శనం. 30 ఏళ్ల క్రితం బీహార్ లో కూడా ఇంత అరాచక పరిస్థితులు లేవు. పేదలపై పెత్తందారీ పోకడలు అంటే ఇవే! తెలుగుదేశం అంటే ఒక కుటుంబం. తండ్రి లాంటి తమ నేతను అక్రమంగా జైల్లో పెడితే బిడ్డలైన కార్యకర్తలు సైకిల్ యాత్ర చేసుకునే హక్కు కూడా లేదా? నడిరోడ్డుపై బూతులు తిడుతూ ఆ సామాన్యులకు మీరు చేసిన అవమానం ప్రజలంతా గమనించారు. ఎల్లకాలం నియంతల పెత్తనం సాగదు. అంతిమ విజయం ప్రజాస్వామ్యానిదేనని భువనేశ్వరి స్పష్టం చేశారు.

సైకో పాలనలో సైకిల్ తొక్కినా నేరమే! పాపాల పెద్దిరెడ్డి అరాచకాలకు అడ్డు,అదుపు లేకుండా పోయిందని లోకేష్ మండిపడ్డారు. బాబుతో నేను అంటూ సైకిల్ యాత్ర చేస్తున్న టీడీపీ కార్యకర్తల పై పెద్దిరెడ్డి రౌడీ గ్యాంగ్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజలు అధికారం ఇచ్చింది టీడీపీ కార్యకర్తల చొక్కాలు విప్పించడానికి, జెండాలు పీకడానికా జగన్? వచ్చే ఎన్నికల్లో వైసీపీ నాయకుల చొక్కాలు విప్పి నడిరోడ్డుపై నిలబెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని లోకేష్ హెచ్చరించారు.

### భువనేశ్వరి యాత్రకు
# భద్రత కల్పించండి

**డీజీపీకి వర్ల రామయ్య లేఖ**

ఈ నెల 25 నుండి టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' పేరిట చేపట్టనున్న యాత్రకు తగిన పోలీసు భద్రత కల్పించాలని రాష్ట్ర డీజీపీ కి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ రాశారు. చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని నారావారిపల్లి నుండి భువనేశ్వరి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక రాష్ట్ర వ్యాప్తంగా గుండెలు పగిలి మృతి చెందిన బాధితుల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించడంతోపాటు.. చంద్రబాబుపై నమోదైన వివిధ అక్రమ కేసులకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు వివరిస్తారన్నారు. ఈ నేపథ్యంలో ఆమె యాత్రకు, రాత్రి బస చేసే ప్రాంతాల్లో తగిన భద్రత కల్పించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా భువనేశ్వరి యాత్ర జరగనున్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత కల్పించాల్సిందిగా ఆయా పోలీసు స్టేషన్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని శనివారం డీజీపీకి రాసిన లేఖలో వర్ల రామయ్య కోరారు.

### ఏపీ హైకోర్టు న్యాయమూర్తులుగా
# నలుగురు ప్రమాణ స్వీకారం

**30కి పెరిగిన జడ్జిల సంఖ్య**




విజయవాడ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన హరినాథ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, న్యాపతి విజయ్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వీరితో ప్రమాణస్వీకారం చేయించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ప్రమాణస్వీకారం చేసిన న్యాయమూర్తుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల పోస్టులు ఉండగా ప్రస్తుతం 27 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఇద్దరు ఇతర రాష్ట్రాలకు బదిలీ కాగా, కర్ణాటక నుంచి జస్టిస్ నరేందర్ బదిలీపై ఏపీ హైకోర్టుకు వస్తున్నారు. ఇక, కొత్తగా నియమితులైన నలుగురితో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి పెరిగింది.




# కన్నీరు పెట్టించిన పాట

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ విజయవాడ తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం పేరుతో కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ రూపొందించిన పాట ఎంతో మందిని కన్నీరు పెట్టించింది. ఈ పాటను మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ శనివారం ఆవిష్కరించగా అక్కడ మీటింగ్ కు హాజరైన ప్రతి ఒక్కరూ కూడా ఆ పాటను చూసి భావోద్వే గానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. పాటను చాలా చక్కగా రూపొందించిన గద్దె అనురాధను లోకేష్ స్టేజీ వద్దకు పిలిచి మాట్లాడగా యువనేతను చూసి ఆమె ఒక్క సారిగా భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు.








చైతన్యరథం

# జగన్‌రెడ్డి పెద్ద ఐరెన్ లెగ్

## టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

పంటలు పండక రైతులు ఇబ్బందులు పడుతుంటే జగన్‌రెడ్డి మాత్రం ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యల్లో నిమగ్నమయి ఉన్నాడని, రాష్ట్ర అభివృద్ధి గురించి ఏ మాత్రం పట్టడంలేదని విమర్శించారు. శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అచ్చెన్నాయుడు అధ్యక్షోపన్యాసం చేస్తూ జగన్‌రెడ్డి తమ అధ్యక్షుడు చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించగలిగారు కానీ, టీడీపీ కార్యకర్తలు, ప్రజల మనసుల నుండి తొలగించలేకపోయారని చెప్పారు. జగన్‌రెడ్డి పాలన కారణంగా నాలుగేళ్ల నుండి అందరూ బాధపడుతున్నారని, రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజలు ద్వేషిస్తున్న ఏకైక సిఎం జగన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. జగన్‌రెడ్డిపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, ఆయన ప్రభుత్వాన్ని బంగాళా ఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, ప్రజలకు నాయకత్వం వహించడమే తాము చేయాల్సిన పని అని అన్నారు. ఎన్నికలకు కేవలం 150రోజులు మాత్రమే ఉన్నాయని, ప్రతి కార్యకర్త, నేత ప్రభుత్వ వైఫల్యాలపై డోర్ టూ డోర్ వెళ్లి ప్రచారం చేయాలని, ప్రతి రోజు, ప్రతి నిమిషం చాలా విలువైందని, ఎన్నికలు జరిగేంతవరకు నేతలంతా విశ్రాంతిఎరుగుక పనిచేయడం తప్ప మరో ప్రత్యామ్నయం లేదని అన్నారు. తప్పుడు కేసులో చంద్రబాబును ఇరికించి పార్టీని లేకుండా చేయాలని జగన్ రెడ్డి కుట్ర పన్నారని, కానీ ఆయన ప్లాన్ బూమ్‌రాంగ్ అయ్యిందని, ప్రతిఒక్కరు రోడ్లపైకి వచ్చి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారని చెప్పారు. జగన్‌రెడ్డి అరెస్టయి జైలుకెళితే అయనింట్లో కుక్క కూడా మొరగలేదని, అయితే అక్రమంగా చంద్రబాబును జైలుకు పంపిస్తే 70కి పైగా దేశాల్లో ఐటీ ఉద్యోగులు నిరసనలు తెలిపారని గుర్తు చేశారు. స్కిల్ కేసులో ముందు మూడు వేల



కోట్ల రూపాయల కుంభకోణం అన్నారని, ఆ తర్వాత 340కోట్ల అన్నారని, ఆ తర్వాత అది కాస్తా 27 కోట్లకు చేరి పార్టీ అకౌంట్‌లో డబ్బులు పడ్డాయని చెప్పారని, ఆ డబ్బులు టీడిపి కార్యకర్తలు కట్టిన సభ్యత్వ డబ్బులని తేలిపోవడంతో చివరకు 8.5 కోట్ల జీఎస్టీ ఎగ్గొట్టారని చెబుతున్నారని, దీనికి చంద్రబాబుకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. చంద్రబాబును కేసులో ఇరికించడానికి,జైల్లోనే కొనసాగించడానికి లాయర్లకు కోట్ల రూపాయలు డబ్బులు చెల్లిస్తున్నారని, ఈ డబ్బు ఎవరబ్బ సొమ్మని తన రాజకీయ కక్ష తీర్చుకోవడానికి జగన్‌రెడ్డి ఉపయోగిస్తున్నారని ప్రశ్నించారు. అదే కృష్ణా జలాలపై హక్కులు కోల్పోతుంటే దాన్ని అడ్డుకునేందుకు మంచి లాయర్‌ను పెట్టలేదని, అదేవిధంగా తెలంగాణా నుంచి విద్యుత్ బకాయిలు తెచ్చుకోవడానికి వాదించడానికి పనికి మాలిన లాయర్‌ను పెట్టడం వల్ల సరిగ్గా వాదించలేకపోయాడని గుర్తుచేశారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు చంద్రబాబు ఎంతో ముందు చూపుతో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును ప్రారంభించారని, ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఇదే విధంగా తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్‌లోనూ,ఆ తర్వాత ప్రధాని అయిన తర్వాతను స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను కొన్ని రాష్ట్రాల్లో అమలుపరిచారని, తాను తిరిగి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తానని, దీనికొక ప్రత్యేక మంత్రిత్వ శాఖను పెడతామని చెప్తున్నారని, అటువంటి ప్రాజెక్టను అమలుచేసిన చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టడం ఘోరమని అన్నారు. చంద్రబాబు ఒక్క రూపాయి కూడా అవినీతి చేయలేదని, జగన్ మాదరి 11 కేసులు లేవని, 16 నెలల జైలుశిక్ష అనుభవించలేదని, తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించలేదని చెప్పారు. జగన్‌రెడ్డి అభివృద్ధిని పూర్తిగా వదిలేసి దోపిడీమీదే కేంద్రీకరించాడని, ప్రజలపై భారాలు మోపాడాని అన్నారు. 14 లక్షల కోట్ల అప్పులు చేసి, 5 లక్షల కోట్ల పన్నులు వేసి, 11 వేల కోట్ల రూపాయల కరెంట్ ఛార్జీలు మోపి ప్రజలను జగన్ రెడ్డి దగా చేశాడని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఈ విషయాలను చంద్రబాబు ప్రజల్లో ఎండగట్టారని, పది రోజుల పాటు ప్రాజెక్టుల వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపారని, అ తర్వాత భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారని, ఇదే సమయంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు విపరీతమైన స్పందన వచ్చిందని, ఇవన్నీ చూసిన జగన్‌కు పిచ్చెక్కిపోయి టిడిపిని ఇబ్బందుల్లో పెట్టాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని, ప్రజల్లో మరింత చైతన్యాన్ని కల్గించగలిగితే ప్రజలంతా వైసిపి నేతలపై తిరగబడతారని అన్నారు. అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు జనసేన పార్టీ సహృదంతో తమతో కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చిందని, వారిని అన్నింటిలోనూ కలుపుకొని ముందుకు పోవాలని సూచించారు. సమన్వయంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, తాము లోకేష్, పవన్ దృష్టికి తీసుకెళ్లి సరి చేస్తామని తెలిపారు. టీడీపీ,జనసేన పొత్తుతో 160 సీట్లు గెలవడం ఖాయమని చెప్పారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని, తమ పార్టీ సానభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారని, దీన్ని అడ్డుకునేందుకు ప్రతి నేత, కార్యకర్త జాగూరకతతో ఉండాలని పిలుపునిచ్చారు. మంత్రి పెద్దిరెడ్డి ఖబద్దార్ అంటూ హెచ్చరించారు. శ్రీకాకుళం నుండి కుప్పంకు వస్తున్న టిడిపి కార్యకర్తలను చొక్కాలు విప్పించి అవమానించారని, ఇదేమైన మీ అయ్యా జాగీరా అని ప్రశ్నించారు. ఇంకో ఐదు నెలల సమయమేఅని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డికి చుక్కలు చూపిస్తామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

---



# కొత్త లోకేష్ మార్కు ముద్ర

(మొదటి పేజీ తరువాయి)

30 నిమిషాలకు పైగా అనర్గళంగా లోకేష్ చేసిన ప్రసంగం సమావేశానికి హాజరైన దాదాపు 600 మంది నాయకులను, పాత్రికేయులను అబ్బురపరచింది. చేతిలో ఎట్టి కాగితం లేకుండా.. నేటి రాష్ట్ర స్థితి, పార్టీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుతో పాటు వివిధ విషయాలపై ప్రణాళికాబద్ధంగా ఆయన చేసిన ఉపన్యాసం ధారాళంగా కొనసాగింది. రాత ప్రతిని చూసి చదవటంలోకూడా తడబడే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగద్విదితమైన ప్రసంగాలను ఈ సందర్భంగా పలువురు సభికులు గుర్తు చేసుకున్నారు.

నేడు నవ్యాంధ్రలో నెలకొనివున్న దారుణ పరిస్థితిని, దీనికి కారణభూతమైన జగన్ రెడ్డి నిర్వాకాలను, చంద్రబాబు, జగన్ రెడ్డిల మధ్య వ్యత్యాసాలను, నాటికి, నేటికి గల తేడాలను లోకేష్ వివరించిన తీరు సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా.. జగన్ రెడ్డి సైకో మానసికతను సోదాహరణంగా వివరించిన విధానం ఎంతో ప్రభావితంగా ఉంది. 7 నెలలుగా సాగిన యువగళం పాదయాత్రలో తమ వాక్పటిమను ఎంతగానో పెంచుకున్న లోకేష్.. అగ్ర రాజకీయ నేతగా భాసిల్లడానికి అవసరమైన వాగ్ధాటిపై పూర్తి పట్టు సాధించారని పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భావ వ్యక్తీకరణలో స్పష్టత తేటతెల్లమైంది.

అజెండా అంశాలపై చర్చ సందర్భంగా లోకేష్ చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వానికి అద్దం పట్టేవిగా ఉన్నాయి. బాగా పనిచేసేవారిని మెచ్చుకోవటం, సూటిగా, సందర్భాన్నిబట్టి వాడిగా, స్పష్టంగా, నిర్మొహమాటంగా మాట్లాడే లోకేష్ ని ఆ వ్యాఖ్యలు ఆవిష్కరించాయి. ఎంతో అనుభవం కలిగిన సీనియర్లను గౌరవించే వైఖరి కూడా వెల్లడైంది. పలు విషయాలపై చర్చ సందర్భంగా పలుసార్లు జోక్యం చేసుకుని లోకేష్ స్పష్టతను, వివరణలను ఇవ్వటం పార్టీ పథకాలు, విధానాల పట్ల అయన పూర్తిస్థాయి అవగాహనను వెల్లడించాయి.

లోకేష్ పాల్గొన్న పార్టీ విస్తృత సమావేశం నిర్ణిత సమయానికంటే గంట సేపు ఎక్కువ కొనసాగింది. సమావేశం చివరిదాక హాజరైన నాయకులెవరూ సభా స్థలం వీడకపోవటం గమనార్హం. అరోగ్య కారణాల వలన ఎవరైనా భోజనం చేయాలనుకుంటే చేసిరండి అని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సూచించినా సభికుల్లో పెద్ద కదలిక లేదు. ఎంతో ఆసక్తికరంగా అజెండా అంశాలపై లోకేష్ చర్చను నిర్వహించటమే దీనికి ప్రధాన కారణమని కొందరు నాయకులు అభిప్రాయపడ్డారు. సమయం, సమావేశపు ప్రాముఖ్యతను తెలిసిన లోకేష్ సమావేశాన్ని ఎంతో ప్రయోజనకరంగా నిర్వహించారని నాయకులు అభిప్రాయపడ్డారు.

### లోకేష్ వ్యాఖ్యలు, సమావేశానికి సంబంధించి కొన్ని వివరాలు :

- తమ ప్రసంగం ప్రారంభానికి ముందు, చివర లోకేష్ 'చంద్రబాబు నాయకత్వం...' అని నినదించగా సభికులంతా పెద్ద ఎత్తున 'వర్ధిల్లాలి' అని స్పందించారు.
- తెదేపా అధినేత చంద్రబాబునాయుడు లేకుండా పార్టీ విస్తృత సమావేశం జరగటం ఇదే మొదటి సారి అంటూ లోకేష్ కొంత ఉద్వేగానికి లోనయ్యారు.
- తదుపరి జరగబోయే విస్తృత సమావేశం చంద్రబాబునాయుడు అధ్యక్షతనే జరుగుతుందని లోకేష్ స్పష్టం చేశారు.
- అక్రమ అరెస్టులతో చంద్రబాబును, తనను భయపట్టాలని జగన్ కుట్ర అని.. తమ డిక్షనరీలో 'భయం' అనే పదమే లేదని లోకేష్ మరోసారి స్పష్టం చేశారు.
- సాంప్రదాయ రాజకీయాలకు కాలం చెల్లింది.. ఒక రాక్షసుడితో పోరాటం చేస్తున్న విషయాన్ని అందరూ గుర్తించాలని ఆయన సూచించారు.
- ప్రజల్లో జగన్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని.. అయినా దానిపైనే అధారపడకుండా తెలుగుదేశం పట్ల ప్రజల సానుకూలతకు నాయకులు, శ్రేణులు శ్రమించాలని స్పష్టం చేశారు.
- ముక్కుసూటిగా మాట్లాడుతూ పార్టీ అంచనాల మేరకు నాయకులు పనిచేయకపోతే.. చివరకు తానే ఫోన్ చేసి పదవి నుంచి తప్పుకోవాలని చెబుతానని సూటిగా చెప్పారు.
- సాంఘిక మాధ్యమాల ప్రాధాన్యత దృష్ట్యా ప్రతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కనీసం 25 వేల మంది ఫాలోవర్స్ ఉండేలా క్రియాశీలకంగా ఉండాలని స్పష్టం చేశారు.
- గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి 5 సార్లు ముఖ్యమంత్రి అయినా చేయలేరని లోకేష్ ఎత్తిచూపారు.
- తాను ఇటీవల సీఐడీ ముందు రెండవ రోజు విచారణకు హాజరైనప్పుడు, విచారణ అనంతరం అక్కడ ఉన్న ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఈ సైకో జగన్ పోవాలి.. సైకిల్ రావాలి అన్నట్లు ఆయన వెల్లడించారు.
- స్కిల్ డెవలప్‌మెంట్ లో ఎట్టి అవినీతి లేదని స్పష్టం చేస్తూ.. రూ.17 లక్షల కోట్ల మేరకు పైగా బడ్జెట్ లు ప్రవేశపెట్టించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఈ కేసులో రూ.27 కోట్లకు కక్కుర్తి పడతారా అంటూ సీఐడీ కుట్రను సూటిగా ఎత్తిచూపారు.
- పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు కృషిని మెచ్చుకుంటూ.. ఆయన అనుభవాన్ని వాడుకునేందుకు మంగళగిరి నియోజకవర్గ అబ్జర్వర్ గా నియమించుకున్నామని లోకేష్ అన్నారు.
- సుదీర్ఘ అనుభవం కలిగిన పార్టీ నాయకులు తమ సూచనలతో పార్టీ కార్యక్రమాల అమలును మెరుగుపరచాలని కోరారు.
- బాగా శ్రమిస్తున్న ఇతర నాయకులను, అజెండా విషయాల చర్చ సందర్భంగా మంచి సూచనలు చేసిన వక్తలను లోకేష్ ప్రశంసించారు.
- సమావేశంలో కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ శ్రీమతి గద్దె అనురాధ జైల్లో ఉన్న చంద్రబాబుపై రచించిన.. 'జగమెరిగిన నేత-నిన్ను జైలు పాలు చేశారే..' అన్న గేయం వీడియోను ప్రదర్శించారు. చూసిన వారి హృదయాలను కదిలించేలా ఈ వీడియో రూపొందటంతో నాయకులు అనురాధను ప్రశంసించగా.. లోకేష్ అమెను వేదికపైకి పిలిపించుకుని అభినందించారు.
- పండుగలు, సెలవులు చూసుకోకుండా రానున్న ఐదు నెలలు నాయకులు, శ్రేణులంతా ప్రజల మధ్య ఉండాలని, వేరే మార్గంలేదని లోకేష్ స్పష్టం చేశారు.

## చంద్రబాబుతో భువనేశ్వరి, బ్రాహ్మణి ములాఖత్

రాజమహేంద్రవరం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టయి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును ఆయన కుటుంబ సభ్యులు శనివారం ములాఖత్‌లో కలిశారు. చంద్రబాబుతో ములాఖత్ అయినవారిలో ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణితోపాటు, దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఉన్నారు.

## భార్య ప్రసవించిన ఆసుపత్రికే భర్త మృతదేహం!

**పల్నాడు జిల్లాలో విషాదం**

**రాత్రిపూట గర్భిణిని మూడు ఆసుపత్రులు తిప్పిన కుటుంబ సభ్యులు డబ్బులు తెస్తానని వెళ్లిన భర్త.. బైక్‌పై వస్తూ రోడ్డు మీద గుంతలో పడి దుర్మరణం**

పల్నాడు జిల్లా: ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని సొంత జిల్లా పల్నాడులో విషాదం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల లేమి కారణంగా ఓ గర్భిణీ మూడు ఆసుపత్రులకు తిరగాల్సి వచ్చింది. రాత్రిపూట పురుటి నొప్పులతో బాధపడుతున్న మహిళను కుటుంబ సభ్యులు ఆసుపత్రుల చుట్టూ తిప్పాల్సి వచ్చింది. చివరకు 70 కిలోమీటర్ల దూరంలోని ఆసుపత్రిలో చేర్పి కాన్పు చేయగా.. డబ్బులు తీసుకొస్తానని ఇంటికి వెళ్లిన భర్త విగతజీవిగా అదే ఆసుపత్రికి చేరడం స్థానికులను కంటతడి పెట్టిస్తోంది. జిల్లాలోని కారంపూడికి చెందిన రామాంజిని అనే మహిళ నిండు గర్భిణి. శుక్రవారం రాత్రి ఆమెకు పురుటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు కారంపూడి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రాత్రి పది గంటలు దాటింది. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రామాంజినిని గురజాల ఆసుపత్రికి తీసుకెళ్లారు. సరైన వసతులు లేవంటూ అక్కడి సిబ్బంది చెప్పడంతో 70 కిలోమీటర్ల దూరంలోని నరసరావుపేట ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఆమెను చేర్చుకుని ప్రసవానికి ఏర్పాట్లు చేస్తుండగా రామాంజిని భర్త ఆనంద్ డబ్బుల కోసం ఇంటికి వెళ్లాడు. కాసేపటికే రామాంజిని పాపకు జన్మనిచ్చింది.

కారంపూడి నుంచి డబ్బులతో తిరిగి ద్విచక్రవాహనంపై నరసరావుపేటకు బయలుదేరిన ఆనంద్.. రోడ్డుపై ఉన్న ఓ భారీ గుంతలో పడి అక్కడికక్కడే చనిపోయాడు. స్థానికులు ఆనంద్ ను నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. భార్య ప్రసవించిన ఆసుపత్రికే భర్త మృతదేహం రావడం చూసిన వారందరినీ కంటతడి పెట్టించింది. భర్త మరణవార్త విని రామాంజిని కన్నీటిపర్యంతమైంది. కాగా, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవం కూడా చేయలేని పరిస్థితి నెలకొనడంపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి ఉందంటే మిగతా చోట్ల ఎలా ఉందోననే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు పోరాడదాం: నిమ్మల

అమరావతి: ఎన్నికలకు కొద్ది సమయమే ఉంది కనుక గ్రామ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నేత వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో నిమ్మల మాట్లాడుతూ కొన్ని నియోజకవర్గాలలో క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారధుల నియామకాలు ఇంకా పెండింగ్ ఉన్నాయన్నారు. ఎలక్షన్ కి కేవలం 120 రోజుల సమయం మాత్రమే ఉంది కనుక ఈ నియామకాలు తొందరగా పూర్తి చేసుకోవాలి. పార్టీ మెయిన్ కమిటీలోని గ్రామ, మండల, పార్లమెంట్ వారీగా కమిటీల పెండింగ్ నియామకాలు కూడా పూర్తి చేసుకుని ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పోరాడాలి. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నారని బాధపడుతూ కూర్చుంటే లాభం లేదు, ఆయన్ని ముఖ్యమంత్రిని చేసేందుకు కష్టపడదాం. తాను ముఖ్యమంత్రిగా గెలిస్తేనే అసెంబ్లీకి వస్తానని చంద్రబాబు నాయుడు శపథం చేశారు. ఆయన మాట నిలబెట్టి ఆయన్ని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనదేదని, అందుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని రామానాయుడు అన్నారు.

## ఓట్ల అక్రమాలను అడ్డుకోవాలి: జీవీ ఆంజనేయులు

అమరావతి: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వాలంటీర్ల సహాయంతో ఓట్ల అక్రమాలకు పాల్పడుతోందని నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు విమర్శించారు. ఓట్లను, బూత్‌లను జంబ్లింగ్ చేసి వాలంటీర్లతో అక్రమాలు చేయిస్తున్నారు. తిరుపతి ఉపఎన్నికల్లో దొంగ ఓట్లతోనే వైకాపా విజయం సాధించింది. వైకాపా దొంగ ఓట్ల కార్యక్రమాలకు అడ్డుకట్టవేయాలి. పార్టీ నాయకులు జిల్లా స్థాయిలో జరిగే ఓట్లసమీక్ష సమావేశాలకు హాజరై అభ్యంతరాలు నమోదు చేయాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనితపించే నాయకుడిని జైల్లో పెట్టారు. భవిష్యత్తుకు భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. టీడీపీ కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# చంద్రబాబు త్వరలో బయటకు వస్తారు: లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

ఇదే విషయాన్ని సమావేశానికి హాజరైన కొందరు నేతలు లేవనెత్తగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించినట్లు సమాచారం. చంద్రబాబు విడుదలపై పలువురు తనను కూడా అడుగుతున్నారని అంటూ లోకేష్ ఈ విషయంపై స్పందించినట్లు తెలిసింది. న్యాయాన్ని కొంతకాలం అడ్డుకోగలరుగానీ.. న్యాయం జరగకుండ చూడలేరని, ధర్మం తమవైపే ఉన్నందున చంద్రబాబు త్వరలో విడుదల అవుతారని లోకేష్ వివరించినట్లు సమాచారం.

అవినీతి నవరణ చట్టం, 2018 లో అంతర్భాగమైన సెక్షన్ 17 ఏ కింద చంద్రబాబుకు రక్షణ తప్పక లభించే అవకాశం ఉందనేది తమ అవగాహన అని, సుప్రీం కోర్టులో చంద్రబాబు స్కిల్ కేసు రద్దుకు దాఖలు చేసిన క్వాష్ పిటీషన్ కు మద్దతుగా చేసిన వాదనలు చాలా బలంగా ఉన్నాయని, సీఐడీ తరపున చేసిన వాదనలు పేలవంగా ఉన్నాయని పలువురు న్యాయ నిపుణుల అభిప్రాయమని లోకేష్ వివరించినట్లు కొందరు నాయకులు తెలిపారు.

సెక్షన్ 17 ఏ ప్రకారం చంద్రబాబుపై స్కిల్ కేసు నమోదు చేసే ముందు సీఐడీ గవర్నర్ అనుమతి తీసుకోవాల్సివుండగా రాష్ట్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించటంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సీఐడీకి అనుకూలంగా తీర్పునివ్వటంతో చంద్రబాబు సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నాలుగు రోజులపాటు విచారణ జరిపిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

అయితే.. ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు వేసిన పిటిషన్ పై శుక్రవారం జరిగిన విచారణలో.. ఈ విషయాన్ని వచ్చే నెల 9 న చేపడతామని, అలోగా క్వాష్ పిటిషన్ పై తుది తీర్పును ఇస్తామని ధర్మాసనం తెలిపింది. అంతకు ముందు స్కిల్ డెవలప్ మెంట్ కేసుపై వాదనల సందర్భంగా.. చంద్రబాబు దీర్ఘకాలంగా జ్యుడీషియల్ కస్టడీలో ఉంటున్నందున ఆయనకు మధ్యంతర బెయిలు ఇవ్వాలని సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ధర్మాసనాన్ని కోరారు.

సుప్రీం కోర్టు ధర్మాసనం సూచన మేరకు.. క్వాష్ పిటిషన్ పై వచ్చే నెల 9 లోగా వచ్చే తీర్పు చంద్రబాబుకి అనుకూలంగా ఉన్నా, ఆయన తరపు న్యాయవాది సాల్వే అభ్యర్థన మేరకు



మధ్యంతర బెయిల్ వచ్చినా చంద్రబాబు జైలు నుండి విడుదల అవుతారు. ఒకవేళ సుప్రీం కోర్టులో చంద్రబాబుకు ఎటువంటి అనుకూల తీర్పు రాకపోతే ఆయన రాష్ట్ర హైకోర్టులో దాఖలు చేసిన బెయిలు పిటీషన్ పై వచ్చే తీర్పుపై ఆయన విడుదల అధారపడి ఉంటుంది.

బెయిలు పిటీషన్ పై గత విచారణ సందర్భంగా చంద్రబాబు పిటీషన్ ను హైకోర్టు వెకేషన్ బెంచ్ చేపడుతుందని న్యాయమూర్తి సురేష్ రెడ్డి అన్నారు. వెకేషన్ బెంచ్ వివరాలు, చంద్రబాబు బెయిల్ పిటిషన్ ను విచారణకు స్వీకరించే తేదీ ఇంకా తెలియాల్సివుంది.

# టీడీపీతో పొత్తు, జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధులకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం**

అమరావతి: టీడీపీతో పొత్తు, వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులతో శనివారం పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహించారు. చర్చల్లో పార్టీ విధానాలకు కట్టుబడి మాట్లాడాలి. వ్యక్తిగత అభిప్రాయాలు, దూషణలకు తావు లేదు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అధికార ప్రతినిధులది గురుతర బాధ్యత. ప్రజోపయోగ అంశాలపై బలంగా మాట్లాడండి. ఎవరైనా ఒక నాయకుడు ప్రభుత్వ పాలసీలకు అటంకం కలిగించినప్పుడు.. అతని విధానాలు, చేసిన తప్పుల గురించి బలంగా ప్రస్తావించండి. కులాలు, మతాలు గురించి మాట్లాడవలసినప్పుడు రాజ్యాంగానికి లోబడి మాత్రమే మాట్లాడాలి. అన్ని మతాలను ఒకేలా గౌరవించాలని, దేవాలయం లేదా చర్చి లేదా మసీదులపై దాడులు జరిగినప్పుడు ఒకేలా స్పందించాలి. ముఖ్యంగా టీవీ చర్చలకు వెళ్లే వారు రాజకీయాలు, సమకాలీన అంశాలు, ప్రజా సమస్యలు పై లోతుగా అధ్యయనం చేయండి. అనవసర విషయాలు, వ్యక్తిగత దూషణలు సమాజానికి హానిచేసే విధంగా చర్చలు ఉండకూడదు. సోషల్ మీడియాకు అనవసరమైన ఇంటర్వ్యూలు ఇవ్వొద్దు. వాటివల్ల కొన్నిసార్లు



లేనిపోని అనుమానాలకు తావిచ్చే ప్రమాదం ఉంది. అదే విధంగా సోషల్ మీడియాలో వచ్చిన ఒక సమాచారాన్ని నిర్ధారించుకోకుండా మరొకరికి పంపడమో, దానిపై హడావిడి చేయడమో వద్దు. పార్టీ ప్రతినిధిగా ఉంటూ సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టవద్దు. పార్టీ ప్రతినిధులు కేవలం పార్టీ కోసం మాత్రమే మాట్లాడాలి. నా సినిమాలు, కుటుంబ సభ్యులపై వచ్చే విమర్శలపై కూడా స్పందించవద్దు. అలా స్పందించుకుంటూ వెళ్తే మన లక్ష్యం పక్కదారి పట్టే అవకాశం ఉంది. జీరో బడ్జెట్ రాజకీయాలు అనే అంశం మీద నేను అభిప్రాయాలు చెప్పలేదు. అదెలా పుట్టిందో తెలియదుగాని నేను జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేస్తానని ప్రచారం చేశారని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేను అన్నది ఓట్లను నోట్లతో కొనే వ్యవస్థను మార్చే విధానం గురించి. అంతేగానీ ఎన్నికల ప్రక్రియలో కార్యకర్తలకు మంచినీళ్లు, టీ కూడా ఇవ్వకుండా పని చేయించుకోవడం గురించి కాదు. ఈ వ్యవస్థలో మార్పు ఇప్పటికప్పుడు సంభవిస్తుందని అనుకోవడం లేదు. రాజకీయాల్లో ఎప్పుడూ శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. మన పార్టీ కమ్యూనిస్టులతో కలసినా, బీజేపీతో కలసినా, టీడీపీతో పొత్తు ఉన్నా అది రాష్ట్ర ప్రజలకు మేలు చేయడానికే విషయాన్ని చర్చల్లో అవసరం అయిన సందర్భాల్లో ప్రస్తావించాలి. ఇతర పార్టీలతో జత కట్టకుండా ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీలు ఉండవన్న విషయాన్ని మరచిపోవద్దు. అదే విధంగా ఏ రాజకీయ పార్టీకి, ఏ నాయకుడికీ నేను వ్యతిరేకం కాదు. వ్యక్తిగతంగా వారు నన్ను దూషించినా శత్రువుగా పరిగణించను. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఎవరిని ఎప్పుడు కలవాల్సి వస్తుందో కూడా మనం చెప్పలేం. ఒక్కోసారి మన ప్రత్యర్థి పార్టీ నాయకుల్ని కూడా కలవాల్సిన సందర్భాలు కూడా రావచ్చు. అందువల్ల చర్చల్లో పాల్గొనే వారు కూడా సుహృద్భావ వాతావరణంలో చర్చలు చేసి, చర్చలు ముగిశాక మంచిగా పలుకరించుకునే వాతావరణం ఉండాలి. ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో అధికార ప్రతినిధుల పాత్ర మరింత ఎక్కువగా ఉంటుంది. పార్టీ అభిప్రాయాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సింది అధికార ప్రతినిధులే. ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి వచ్చే నెలలో ఒక వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ అన్నారు.

# న్యాయస్థానాల చెవులు మారుమోగేలా నిజాలు వినిపించాలి: పంచుమర్తి

అమరావతి: యువతకు ఉపాధి కల్పనలో భాగంగా చంద్రబాబునాయుడు ముందుచూపుతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది నిజమని ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ ఉద్ఘాటించారు. 42 స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు స్థాపించడం నిజం. అందులో లక్షల విలువచేసే పరికరాలు ఉన్నమాట నిజం. లక్షల మందికి శిక్షణ ఇవ్వటం నిజం. తద్వారా వేలాది మంది యువత ఉద్యోగాలు పొందిన మాట నిజం. ఒక్క ఆధారం కూడా చూపకుండా రాజకీయ కక్షతో అక్రమ అరెస్ట్ చేయడం నిజం. రూ.5,598 కోట్ల వ్యయం అయ్యే ఫైబర్‌నెట్ ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు రూ.270 కోట్లకు పూర్తిచేసి మారుమూల ప్రాంతాలకు టీవీ, టెలిఫోన్, ఇంటర్నెట్ ఇచ్చిన మాట నిజం. ఫైబర్ నెట్ ద్వారా ఆధునిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు చంద్రబాబు అన్న మాట నిజం. అదేవిధంగా రాజధాని అమరావతిని అభివృద్ధి చేసేందుకు ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటుచేయాలని చంద్రబాబునాయుడు కన్న కల నిజం. ఇన్నర్ రింగ్ రోడ్డు కార్యరూపం దాల్చలేదన్నది నిజం. సెంట్ భూమి కూడా సేకరించలేదన్నది నిజం. ప్రభుత్వం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నది నిజం. నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నది నిజం. లేని ఇన్నర్ రింగ్ రోడ్డు గురించి చంద్రబాబునాయుడుపై వైసీపీ బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నది నిజం. ఈ నిజాలన్నీ ప్రజలకు తెలియాలి. 107 దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలకు తెలియాలి.

ఈ నిజాలను నిలబెట్టాలి. న్యాయ స్థానాల చెవులు మారుమోగేలా నిజాలు వినిపించాలి. తండ్రి ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా, భర్త ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా ఏనాడూ దర్పం చూపించని మహాసాధ్వి భువనేశ్వరమ్మ. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 1997 నుంచి ఈ క్షణం వరకు ఉచితంగా పేదలకు విద్య, వైద్యం అందించడమే కాకుండా కరోనా సమయంలో ఆక్సిజన్ ప్లాంట్లు అప్పటికప్పుడు స్థాపించి, అవసరమైన మందులు పంపిణీ చేసి, కొన్ని వేలమంది ప్రాణాలు కాపాడిన అమ్మ భువనేశ్వరమ్మ. అకాల వర్షాల వల్ల అన్నీ పోగొట్టుకున్న బాధితులకు అండగా నిలిచి వారికి నిత్యావసర సరుకులతో పాటు వైద్యం అందించిన మానవతావాది భువనేశ్వరమ్మ. భువనేశ్వరిని వైసీపీ నేతలు అవమానించినా, తన భర్తను అక్రమ అరెస్ట్ చేసి నిర్బంధించినా 43 రోజులుగా అన్నీ దిగమింగుకుని కార్యకర్తలను తన బిడ్డలుగా తలచి, చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో చనిపోయిన వారి కుటుంబాలను ఓదార్చడానికి 'నిజం గెలవాలి' పేరుతో ముందుకు రాబోతున్నారు. నిజాన్ని గెలిపిద్దాం, నిజాన్ని నిలబెడదాం. భువనేశ్వరి గారి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపు ఇచ్చారు.

## రేపటి నుంచి ఏలూరి ప్రజా రక్షణ యాత్ర

పర్చూరు: ఈనెల 23 నుంచి మన పల్లెకు మన ఏలూరి పేరుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజా రక్షణ యాత్ర పేరిట సైకిల్ యాత్ర పారంభించనున్నారు. విజయదశమి పర్వదినం రోజున మార్టూరు మండలం రాజుగారిపాలెం నుంచి ఈ సైకిల్ యాత్ర ప్రారంభమవుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు వివరిస్తూ, రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, దోపిడీలపై ప్రజలను చైతన్యం చేస్తూ ఈ యాత్ర సాగుతుంది. అదే సమయంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించేలా యాత్ర సాగనుంది.

# ఏపీ హేట్స్ జగన్..! ఎందుకంటే?

అమరావతి, చైతన్యరథం: సిఎం జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ప్రజలపై ఎనలేని భారాలను మోపారు. నిత్యవసర సరుకుల ధరలు మండిపోతున్నాయి. పెట్రోల్, డీజిలపై అదనపు పన్నులు వేసి అన్ని రకాల వస్తువుల ధరల పెరుగుదలకు కారణమయ్యారు. ఈ ధరల భారాన్ని సామన్యులు భరించలేపోతున్నారు. అందుకే వారంతా జగన్ను ద్వేషిస్తున్నారు. అంతకముందు చంద్రబాబు పాలనతో పోలిస్తే జగన్ రెడ్డి పాలనలో ధరలు భారీగా పెరిగాయి.

## ధరలు, పన్నులు, ఛార్జీల బాదుడే బాదుడు

### భారీగా నిత్యావసర సరుకుల ధరలు - ప్రతి పేద కుటుంబంపై రూ.2,79,136 అదనపు భారం

| వస్తువు | చంద్రన్న పాలనలో కిలో ధర(రూ.) | జగన్ రెడ్డి పాలనలో కిలో ధర(రూ.) | ఒక కుటుంబంపై నెలకు భారం | | అధనపు భారం ఒక నెలకు (రూ.) |
|---|---|---|---|---|---|
| | | | ఒక కిలోపై వ్యత్యాసం (రూ.) | నెల వాడకం | |
| బియ్యం | 40 | 55 | 15 | 25 కిలోలు | 375 |
| రేషన్ కందిపప్పు (ప్రస్తుతం రద్దు చేశారు) | 40 | 180 | 140 | ఒక కిలో | 140 |
| వంట నూనె | 89 | 165 | 76 | 3 లీటర్లు | 228 |
| పెసరపప్పు | 86 | 173 | 87 | ఒక కిలో | 87 |
| మినప పప్పు | 79 | 162 | 83 | ఒక కిలో | 83 |
| పంచధార | 26 | 50 | 24 | 2 కిలోలు | 48 |
| వేరుశనగపప్పు | 80 | 164 | 84 | ఒక కిలో | 84 |
| చింతపండు | 122 | 310 | 188 | ఒక కిలో | 188 |
| కూరగాయలు+పళ్లు (నెలకు సగటున) | 500 | 1200 | 700 | సగటున | 700 |
| పెట్రోల్ | 76 | 112 | 36 | 15 లీటర్లు | 540 |
| గ్యాస్ | 746 | 970 | 224 | ఒక సిలిండర్ | 224 |
| విద్యుత్ఛార్జీలు | 200 | 500 | 300 | సగటు ధర | 300 |
| చెత్త పన్ను | 0 | 120 | 120 | కొత్తగా బాదుడు | 120 |
| ఇంటిపన్ను(ఏడాదికి) | 200 | 800 | 600 | నెలకు రూ.50 | 50 |
| ఫైబర్నెట్/కేబుల్ | 149 | 350 | 201 | బాదుడు | 201 |
| మద్యం(ఒక క్వార్టర్) | 60 | 160 | 100 | సగటు 20 రోజులు | 2000 |
| ఒక నెలకు ఒక పేదకుటుంబంపై జగన్ రెడ్డి మోపిన సగటు అదనపు భారం | | | | | రూ.5,368 |
| 52 నెల్లో ఒక్కో కుటుంబంపై జగన్ రెడ్డి మోపిన అదనపు భారం (రూ.5,368x52 నెలలు) | | | | | రూ.2,79,136 |





# టీడీపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం దృశ్యాలు















# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై 39వ రోజూ కొనసాగిన నిరసనలు



అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ శ్రేణుల నిరసనలు 39వ రోజు శనివారం కూడా కొనసాగాయి. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం సంతమాగలూరు మండలంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ 14వ రోజు సైకిల్ యాత్ర చేపట్టారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు కుమారుడు బండారు సంజీవ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొత్తూరు సెంటర్ హనుమాన్ అలయం నుంచి చింతలూరు శ్రీ వెంకటేశ్వర స్వామి అలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం చింతలూరు వెంకటేశ్వర స్వామి ఆలయ సోపానాలను మోకాళ్ళపై ఎక్కి శ్రీనివాసుని దర్శించుకున్నారు. కోనసీమజిల్లా ఆలమూరు మండల కేంద్రంలో తెలుగుమహిళలు జనార్థన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని వేదపారాయణం చేసి చంద్రబాబు నాయుడు త్వరగా జైలునుండి విడుదల కావాలని జనార్థనస్వామిని వేడుకున్నారు. అనంతపురం అర్బన్ లో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకినాడ జిల్లా రామచంద్రపురంలో తెలుగుమహిళలు బాలాత్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వరస్వామి, అంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. సత్యసాయి జిల్లా కదిరిలో మరకత మహాలక్ష్మి అమ్మ వారికి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్‌లో కనకదుర్గమ్మ సన్నిధిలో పూజా కార్యక్రమాలు జరిపించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం గణపవరంలో శ్రీపతి అనే తెలుగుదేశం కార్యకర్త చంద్రబాబుపై ప్రత్యేక అభిమానం చాటుకుంటూ వినూత్న నిరసన చేశారు. కాట్రు శ్రీపతి మనవరాలు శివజోషిత ఓణీల మహోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటితో కలిసి జోషిత కుటుంబసభ్యులు, తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రబాబుకు మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని సంఘీభావం తెలిపారు.




















# నిర్దోషిగా నిరూపించుకోమని జగన్‌కి సలహా ఇవ్వగలవా సజ్జలా?

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని సజ్జల రామకృష్ణా రెడ్డి సుద్దులు చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తుంది. మరి సజ్జల సుద్దులు సియం జగన్ రెడ్డికి వర్తించవా అంటున్నారు ప్రజలు? తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడి వేలకోట్ల ప్రజా ధనం దోపిడీ చేసిన అక్రమాస్తుల కేసులో బెయిల్‌ను రద్దు చేసుకుని న్యాయస్థానంలో నిర్దోషిగా నిరూపించుకుని పవిత్రుడుగా ప్రజాక్షేత్రంలో ఉండాలని ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి సజ్జల సలహా ఇవ్వగలరా? పదేళ్లుగా వ్యవస్థలను మేనేజ్ చేస్తూ బెయిల్‌పై ఉండి, విదేశీ పర్యటనలకు వెళుతున్న ప్రతి సారి కోర్టు అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితిలో వున్న జగన్ రెడ్డికి బెయిల్‌పై ఉండటం కరక్టు కాదని, ప్రజా జీవితంలోవున్న వారు నిర్దోషులుగా వుండాలని, తానూ ఎటువంటి అవినీతికి కి అక్రమాలకు పాల్పడలేదని కోర్టులో రుజువు చేసుకోవాలని జగన్‌కు సలహాదారుడుగా సజ్జల ఎందుకు సలహా ఇవ్వడంలేదని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముందు సీబీఐ నిగ్గు తేల్చిన రూ.43వేల కోట్ల దోపిడీలో జగన్ రెడ్డి నిర్దోషిత్వం నిరూపించు కోవాలని జగన్ రెడ్డికి సలహా ఇస్తే బాగుంటుంది. తాము ఏదో పవిత్రులు అయినట్లు, చంద్రబాబు దోషి అయినట్లు సజ్జల సుద్దులు చెప్పడం సిగ్గుచేటు. దేశంలో ఏ ముఖ్యమంత్రి పైన అయినా ఇన్ని చార్జి షీట్లు, ఇన్ని కేసులు ఉన్నాయా? అట్లాగే బాబాయి వివేకానంద రెడ్డి హత్య విషయంలో కూడా మీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోగలరా సజ్జల గారు? కావున సజ్జల ఎన్నిసుద్దులు చెప్పినా మీరు పవిత్రులు, నీతి మంతులు అయిపోరని గుర్తించాలి. ముందు నిర్దోషిత్వాన్ని నిరూపించుకొని ఇతరుల నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని అడిగితె అర్థవంతంగా ఉంటుంది.

తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడాల్సిన వనరులతో హవాలా నడిపి లెక్కలేనన్ని బినామీ కంపెనీలతో చట్టం కళ్ళు గప్పి నేరపూరిత కుట్రలకు పాల్పడి నీతిని,నిజాయితీని పాతాళంలో పాతరేసిన జగన్ రెడ్డి ముఠా రాజకీయ డ్రామాలతో రక్తి కట్టిస్తున్నారు. కావున సజ్జల ఎన్ని నీతులు చెప్పినా పవిత్రులు కాలేరని సజ్జల గుర్తించాలి. చంద్రబాబు నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలంటూ సుద్దులు చెబుతున్న సజ్జల ప్రజల తరపున అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని, పాలన వ్యవస్థను విధ్వంసం చేసి దాదాపు లక్షకోట్ల ప్రజాధనం దోపిడీ చేసి 16 నెలలు జైలు జీవితం గడిపి దాదాపు 17 చార్జి షీట్లలో ఏ1 ముద్దాయిగా వుండటం, అన్నిటిలో 420 కేసులు నమోదు చెయ్యడం, ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లాల్సి రావడం 2,500 కోట్లకు పైగా ఆస్తులు జప్తు చేయడం జగన్ రెడ్డి నిర్దోషిత్వానికి నిదర్శనమా? అధికారం అండతో అడ్డగోలుగా నిబంధనలు మార్చి సొంత సంస్థల్లోకి నిధులు మళ్లించారని, రూ.43 వేలకోట్ల ప్రజాధనం అవినీతి జరిగిందని సీబీఐ ప్రాథమికంగా నిర్ధారించడం, ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని సుప్రీం కోర్టు న్యాయవాదులు ప్రశ్నించడం, నా సర్వీసులో ఇన్ని కోణాలున్న కేసును చూడలేదని సీబీఐ డైరెక్టర్ వ్యాఖ్యానించడం మీ నిజాయితీకి,నిర్దోషిత్వానికి అద్దం పడుతున్నాయా? అవినీతి డబ్బుతో రూ.1250 కోట్లతో పత్రిక, టీవిలతో మీడియా సామ్రాజ్యం నిర్మించి నిత్యం అబద్దాలు ప్రచారం చేసి తానూ నిజాయితీ పరుడను అని,జనోద్దారకుడిని అని ప్రజల కళ్ళు కప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రయోజనాలు కాల రాస్తూ,ప్రజాధనం దోపిడీ చెయ్యడం మీ నీతి, నిజాయితీనా? సొంత బాబాయి వివేకానంద రెడ్డిని గొడ్డలి వేటుతో హత్య చెయ్యడం, శవానికి కుట్లువేసి గుండె పోటుగా నమ్మించాలని చూడటం. తర్వాత స్వరం మార్చి చంద్రబాబే వివేకాను హత్య చేయించారని ప్రచారం చెయ్యడం మీ నిర్దోషిత్వానికి నిదర్శనమా?

రాజకీయ ప్రతీకారంతో అక్రమ కేసులో అన్యాయంగా చంద్రబాబును ఇరికించారు. 43 రోజులు దాటినా నేరాన్ని నిరూపించే ఒక్క ఆధారం చూపలేక పొయ్యారు. ధర్మో రక్షిత రక్షితః అన్నసూత్రాన్ని ఉద్దేశ పూర్వకంగా ఉరితీశారు.రాష్ట్రంలో సిఐడి పోలీసులు అత్యుత్సాహం చూపించి ముఖ్యమంత్రిని సంతృప్తి పరచడానికి చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ప్రభుత్వ కల్పిత, ప్రేరేపిత చంద్రబాబు అరెస్టు అని దేశ ప్రజలందరూ ముక్త కంఠంతో ఖండిస్తున్నారు. ఒక నేరస్థుడు రాజ్యం ఏలుతుంటే, నీతిమంతుడు చంద్రబాబు జైలు పాలు అయ్యారు. ఆయనపై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ మాయోపాయాలను ప్రజలు గ్రహించి దేశవ్యాప్తంగా చంద్రబాబుకి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు, ప్రజలు స్వచ్ఛందంగా బయటికి వచ్చి ఉద్యమం చేస్తున్నారు. అన్ని రాజకీయ పక్షాలు చంద్రబాబు అక్రమ అరెస్టును బలంగా ఖండించాయి. ఎటువంటి ఆధారాలు చూపకుండా అధికారాన్ని ఉపయోగించి చంద్రబాబుని అరెస్టు చెసి ఆయన దోషి అంటూ సజ్జల సునాకానందం పొందుతున్నారు. తాము ఏదో పవిత్రులు, సత్యసంధులు అయినట్లు, చంద్రబాబు అవినీతికి పాల్పడినట్లు అయన దోషి అని ఇష్టాను సారం మాట్లాడుతున్నారు. ఆరిపొయ్యే దీపానికి వెలుగు ఎక్కువట ఆ చందంగానే సజ్జల కూడా వెలుగుతున్నాడు. తొందర వద్దు మరొక ఆరు నెలలు ఆగితే ప్రజలు ఎవరు ఎక్కడ ఉండాలో నిర్ణయిస్తారు. మిడిసి పడవద్దు, ఎందరో మహా నియంతలే కనుమరుగు అయ్యారు. మీరు చంద్రబాబుని విమర్శించినంత మాత్రానా గొప్పవారు కాదు. జగన్ దగ్గర మెప్పు పొందడం కోసం ఇష్టాను సారం మాట్లాడుతున్నారు.

విజ్ఞత మరచి సజ్జల చంద్రబాబుపై విషం కక్కుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో అయన మహానాయకుడుగా వెలిగిపోతున్నారు. చంద్రబాబు ఆరోగ్యం పైనా వెటకారాలు చేస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, వయసును పరిగణంలోకి తీసుకోకుండా స్కిల్ ఎలర్జీతో ప్రాణాలు పోతాయా అని, చంద్రబాబు ఆరోగ్యంపై డ్రామాలు ఆడుతున్నారని, కోర్టు అనుమతితో ఆయనకు ఇంటి నుండే భోజనం వస్తుందని, ఆ భోజనంలో మీరే ఏమైనా కలుపుతున్నారేమో అని, ఆయనకు ప్రాణ హాని ఉందంటే ఆయన కుటుంబ సభ్యుల పైనే అనుమానం ఉందని సజ్జల మాట్లాడటం విన్న ప్రజలు సజ్జల అన్నమేనా తినేది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అడ్డంగా బుక్ అయిన చంద్రబాబు దొంగతనం చేసి సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారని,అధికారాన్ని ఉపయోగించి చంద్రబాబు ఇష్టాను సారం దోచుకొన్నారని,టీడిపి అంటే తోడు దొంగల పార్టీ అని, ఇలా అనేక ఆరోపణలతో చంద్రబాబుపై, లోకేష్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు సజ్జల. అవినీతి,అరాచక పాలనపై ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో సహనం కోల్పోయి అసహనంతో ఆధారాలు లేకుండా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పై పిచ్చి కూతలు కూస్తూ అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారు. చంద్రబాబును విమర్శించడానికి అసలు సజ్జల ఎవ్వరు? ఒక సలహా దారుడిగా ప్రభుత్వం వద్ద జీతం తీసుకొంటున్న ఒక ఉద్యోగి మాత్రమే. ఒక ప్రజా ప్రతినిధి కూడా కాదు. ఎన్నడూ ప్రజలతో ఎన్నుకోబడలేదు. సాక్షి పేపరు ఆఫీసులో జర్నలిస్ట్ గా పనిచేస్తున్న ఈయనను ప్రభుత్వం సలహా దారుడిగా నియమించుకొన్నది. ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాల్సిన సజ్జల ప్రతిదానికి ప్రెస్ మీట్ పెట్టి చంద్రబాబు పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. చంద్రబాబును ప్రశ్నించడానికి, విమర్శించడానికి ఉన్నసజ్జల అర్హత లేమిటి? ప్రభుత్వం వద్ద జీతం తీసుకొంటూ ప్రతిపక్షనాయకుడిని విమర్శించడం ఏమిటి? చంద్రబాబుపై సజ్జల చేస్తున్న విమర్శలు ఆయన యజమాని సంబర పడటానికి పనికి వస్తాయి తప్ప ప్రజలకు పనికి రావు. సలహా దారుడు, సలహా దారుడుగానే ఉండాలి.

మంత్రులు విలువ లేకుండా చెల్లని కాసులుగా,బానిసలుగా మిగిలిపోయారు. పెత్తనం అంతా సలహాదారుడు సజ్జల రామ కృష్ణా రెడ్డే వెలగ పెడుతున్నారు. మంత్రులను ,ఉప ముఖ్యమంత్రులను బొమ్మలను చేసి సలహాదారుడే పెత్తనం చేస్తున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధపాలనకు సమాధి కట్టి సలహా దారుకి పెత్తనం అప్పగించారు .సమస్త పాలనా యంత్రాంగాన్ని సలహా దారుడే శాసిస్తున్నారు. ప్రతి విషయం పై సలహా దారుడు మాట్లాడటం తప్ప ఏనాడూ ముఖ్యమంత్రి ఏ విషయం పైనా మాట్లాడి ఎరుగరు. ముఖ్యమంత్రి కూర్చొని లాప్ టాప్‌ల్లో మాయ బటన్లు నొక్కడానికి, అబద్దాల ప్రకటనలతో ప్రజలను మాయచెయ్యడం తప్ప మరొకటి చేతకాదు. బటన్లు నొక్కడానికి ముఖ్యమంత్రి పదవి అవసరం లేదు.అటెండర్లు కూడా చెయ్యగలరు. ఏది ఏమైనా రాజకీయ ప్రతీకారంతో అక్రమ కేసులో అన్యాయంగా చంద్రబాబును ఇరికించారు. నేరాన్ని నిరూపించే ఒక్క ఆధారం చూపలేక పొయ్యారు. చంద్రబాబుపై అక్రమ కేసులుపెట్టి పైశాచిక అనందం పొందుతున్నారు జగన్ రెడ్డి ముఠా.ముందు సీబీఐ నిగ్గు తేల్చిన రూ.43వేల కోట్ల దోపిడీలోజగన్ రెడ్డి నిర్దోషిత్వం నిరూపించుకోవాలని, వివేకానంద రెడ్డి హత్య కేసులోకూడా నిర్దోషులుగా నిరూపించుకోవాలని సియం జగన్ రెడ్డికి సజ్జల సలహా ఇస్తే బాగుంటుంది.నీతులు చెప్పడం కాదు, ఆచరించాలి.

## పి. కొత్తపల్లి గ్రామంలో 'బాబుతో నేను' ఇంటింటి ప్రచారం

అత్మకూర్ (చైతన్యరథం) : రాప్తాడు నియోజకవర్గం అత్మకూరు మండలంలోని పి కొత్తపల్లి గ్రామం నందు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాబుతో నేను డోర్ టు డోర్ కార్యక్రమంలో ఏ తప్పు చేయని నారా చంద్రబాబునాయుడు పై కక్ష సాధింపు కోసం ఏ సరైన ఆధారం చూపకుండా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలు నందు ఉంచి నందున ఈ అక్రమ అరెస్టు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడమైనది దీనితోపాటు భవిష్యత్తుకు గ్యారెంటీగా ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించి రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే నారా చంద్రబాబు నాయుడుకి ప్రతి ఒక్కరు తోడుగా ఉండి జరగబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు రాష్ట్ర టీసీ సెల్ నాయకులు వల్లెపు నాగేంద్ర, వడ్డే తెలుగు యువత అంకె ఆనంద్ మాజీ కన్వీనర్ చౌదరి ఉమాపతి నాయకులు, మదిగుబ్బ లక్ష్మీనారాయణ, అనుమప్ప చౌదరి, హరి కిష్టప్ప, రాము దాము వార్డ్ మెంబర్, సీతప్ప పూల ఓబుళపతి, బాబా దొడగుట్టు నాగార్జున విద్ది ఓబులేసు, మెకానిక్ రామాంజనేయులు చెన్నమ్మ పెద్ద లక్ష్మి దేవమ్మ, మరెప్ప నాయుడు, వెంకట్ నారాయణ, మంగళ ఆనందు, గాలి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



# జోకర్ జోగి రమేష్ సిగ్గుపడు..

- దేశ విదేశాల్లో చంద్రబాబుకు మద్దతు కనబడలేదా?
- సంక్షేమానికి పేటెంట్ రైట్స్ తెలుగుదేశం పార్టీనే
- పేదల పక్షమెవరో.. పెత్తందారుడెవరో రుషికొండ చెబుతోందన్న వీరంకి వెంకట గురుమూర్తి

విజయవాడ (చైతన్యరథం) : నిద్ర పోయిన వాడిని లేపొచ్చు కానీ, నటించే వాడిని లేపడం కష్టమని జోకర్ జోగి రమేష్ లాంటి వారిని చూస్తే నిజమేననిపిస్తోందని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అన్న క్యాంటీన్లతో పేదల కడుపు నింపితే జగన్ రెడ్డి రద్దు చేశాడు. చంద్రబాబు పెళ్లి కానుకలతో ఆడబిడ్డకు అండగా నిలిస్తే జగన్ రెడ్డి రద్దు చేశాడు. పేదలకు చంద్రబాబు ఇళ్లు కట్టించి ఇస్తే, జగన్ రెడ్డి రోడ్డున పడేశాడు. చంద్రబాబు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్, విదేశీ విద్యతో చదువుకు తోడుగా నిలిస్తే జగన్ రెడ్డి రద్దు చేశాడు. చంద్రబాబు పెన్షన్లు రూ.1800 పెంచితే జగన్ రెడ్డి పెంచిందెంత? చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తే జగన్ రెడ్డి నాశనం చేశాడు. చంద్రబాబు పెట్టుబడులు, పరిశ్రమలు రప్పించి యువతకు ఉద్యోగాలిస్తే జగన్ రెడ్డి కంపెనీలను తరిమికొట్టాడు. ఉద్యోగ నోటిఫికేషన్లు దూరం చేశాడు. చంద్రబాబు పండుగలకు కానుకలిస్తే, జగన్ రెడ్డి రద్దు చేశాడు. ఇలా పేదల్ని ఆదుకునేందుకు చంద్రబాబు చేపట్టిన పథకాలన్నీ రద్దు చేసి, ప్రాజెక్టుల్ని కూల్చేసిన జగన్ రెడ్డిని మించిన దుర్మార్గుడు, పేదల ద్రోహి ఇంకొకరుంటారా? పేదల్ని సెంటు పట్టాలో కుక్కి తాను మాత్రం రూ.500 కోట్లతో భారీ ప్యాలెస్ కట్టుకుంటున్న జగన్ రెడ్డిని మించిన పెత్తందారుడెవరు?

ఆరోజు మీ నాయకుడు జగన్ రెడ్డి రూ.43వేల కోట్ల ప్రజల సొమ్ము దొబ్బితిని, 16 నెలలు జైల్లో ఉంటే ఏ ప్రాంతంలో కూడా ప్రజలు మద్దతు తెలపలేదు. కనీసం రోడ్డెక్కలేదు. కానీ, ఈ రోజు చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేస్తే రాష్ట్రంలోని యువత అంతా రోడ్డెక్కింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పూణె లాంటి నగరాల్లో ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారు. 70 దేశాల్లో చంద్రబాబుకు మద్దతుగా నిలిచారు. ఇంత జరిగినా ఎవరూ మద్దతు తెలపలేదు అంటూ మాట్లాడే నిన్ను చూస్తే జాలి కలుగుతోంది. పేదల నోటి దగ్గరి తిండి దూరం చేశారు. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు. మహిళలకు రక్షణ లేదు. పైగా ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనంతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ రెడ్డిని మించిన పెత్తందారుడెవరైనా ఉంటారా. చంద్రబాబుకి సంఘీభావంగా సైకిల్ మీద వెళున్న వారిని అడ్డుకుని, బెదిరించి, బొక్కాలు విప్పించిన మిమ్మల్ని మించిన రౌడీలు, పెత్తందారులు ఎవరైనా ఉన్నారా? అందుకే ఏదైనా మాట్లాడే ముందు కాస్త ఆలోచించి మాట్లాడు. ఇలా ఎన్ని సార్లు బుజ్జికన్న (మీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు భాషలో) అవుతావు అని వీరంకి వెంకట గురుమూర్తి ఎద్దేవా చేశారు.



## 2024లో ముఖ్యమంత్రిగా
# చంద్రబాబు అసెంబ్లీలో అడుగు పెట్టడం ఖాయం

- త్వరలోనే ఆయన నిజాయితీ నిరూపించుకుని బయటకొస్తారు
- విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో మాజీ మంత్రి పరిటాల సునీత
- అమ్మవారికి ప్రత్యేక పూజలు.. దుర్గమ్మ ఆశీస్సులు చంద్రబాబుకు ఉంటాయన్న సునీత



విజయవాడ (చైతన్యరథం): 2024లో టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగుపెడుతారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సర్వసభ్యసమావేశానికి విజయవాడకు వెళ్లిన ఆమె దుర్గమ్మను దర్శించుకున్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో, శ్రీచక్ర అధిష్ఠాన శక్తిగా, పంచ దశాక్షరీ మహామంత్రాది దేవతగా దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని పూజలు చేసినట్టు చెప్పారు. అలాగే చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని.. నిజాయితీగా బయటకు రావాలని అమ్మవారిని ప్రార్థించినట్టు చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్ లో ఎలాంటి అవినీతి లేకపోయినా ఆయన్ని అక్రమంగా జైలుకు పంపారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన కచ్చితంగా కోర్టుల్లో నిజాయితీ నిరూపించుకుని బయటకు వస్తారన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో భారీ విజయం సాధించి.. అసెంబ్లీకి ముఖ్య మంత్రిగా వస్తారన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు

అనంతపురం (చైతన్యరథం): అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై వస్తున్న వార్తల నేపథ్యంలో ఆయన ఆరోగ్యం మెరుగు పడాలని కోరుతూ తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం హౌసింగ్ బోర్డ్ నందు తెలుగు మహిళలందరూ వెళ్లి చంద్రబాబు నాయుడు త్వరగా కోలుకోవాలని పూజలు చేయడం జరిగింది. చంద్రబాబు నాయుడు పైన ఈ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను వెంటనే కొట్టివేయాలని, ఇంద్రునిలో అయినా మచ్చ ఉంటుందేమో కానీ మా చంద్రబాబు నాయుడుకి ఎటువంటి మచ్చ లేకుండా కడిగిన ముత్యంలో ఆరోగ్యంగా బయటికి రావాలని తెలుగు మహిళలందరూ కలిసి ప్రార్థనలు చేసాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి తేజస్విని, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి హసీనా, పార్లమెంట్ అంగన్వాడి అధ్యక్షురాలు రమాదేవి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణవేణి వేణి, ప్రచార కార్యదర్శి కంటాదేవి, కార్యదర్శి మహేశ్వరి, నగర మహిళా ప్రధాన కార్యదర్శి జానకి, ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి, నగర కార్యదర్శి వరాలు,రాములమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అవినీతిని నిరూపించలేని అసమర్ధముఖ్యమంత్రి

- కోవెలమూడి రవీంద్ర



గుంటూరు (చైతన్యరథం): రాజకీయ కుట్రలో భాగంగా చంద్రబాబును అరెస్ట్ చేసి జగన్ అండ్ కో పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారని, చంద్రబాబు ను అరెస్టు చేసి 43 రోజులు గడుస్తున్న కూడా ఇప్పటికి 1రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపించలేక పోయారు. కోవెలమూడి రవీంద్ర విమర్శించారు.శనివారం 20వ డివిజన్ లోని నల్లచెరువులో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకి గ్యారెంటీ, బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. పార్టీ శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు అరెస్ట్‌తో వైసీపీకి కాలం చెల్లిందని వ్యాఖ్యానించారు. ఒక విజన్‌ను ఉన్న నాయకుడిగా చంద్రబాబుకు మంచి గుర్తింపు ఉందని ఓర్వలేకే ఆయన పేరు ప్రతిష్టలకు భంగం కల్పించాలనే ఏకైక లక్ష్యంతో వైసీపీ నాయకులు ఆయన ప్రతిష్ఠతకు మసి పూయాలన్న ఆలోచనతో అక్రమ అరెస్టుకు సిద్ధపడ్డారని ఆరోపించారు. స్కిల్ డెవలప్ మెంట్‌లో అవినీతి జరిగిందన్నది వైసీపీ అబద్ధపు ప్రచారం మాత్రమే అని ఇప్పటికే నిరూపితమైందని కోవెలముడి రవీంద్ర (నానీ) తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈరెంటి వర ప్రసాద్, తన్నీరు కృష్ణ,మొహమ్మద్ రఫీ,జాఫర్, రబ్బానీ, ఇమ్రాన్, రహీమ్,కరిమునిస్సా, రాళ్లబండి, పుణుగుపాటి అంజనేయులు,గాలం వెంకటేశ్వర్లు, ఏపీ యాదవ్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, ములకా సత్యవాణి రెడ్డి,పొదిలి వాసు,నాగూర్,పోపూరి నరేంద్ర, మానం శ్రీనివాస్, కన్నసాని రాజా పాల్గొన్నారు.

## శ్రీనివాసాపురంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



కొత్తపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కొత్తపేట నందు ప్రధాన రహదారి చుండూరు పాలెం శ్రీనివాసపురం నందు ఇంటింటికి కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు విష్ణు మొలకల మధుబాబు, తేలప్రోలు నాగేశ్వరావు, అడ్డగడ రామయ్యా, నాసిక వీరభద్రయ్యా, చుండూరు శ్రీనివాసరావు, కొతరపు జనార్ధనరావు, చుండూరు సుబ్బారావు, గజవల్లి శ్రీనివాసరావు, ఉసురుపాటి సురేష్, గంజి పురుషోత్తం, అనపర్తి రత్నబాబు, కొంద్రు రత్నబాబు, పులిపాటి అశోక్, అంగిరేకుల వెంకటేశ్వరరావు, గోలి సుబ్రహ్మణ్యం, కుంచాల రామాంజనే యులు, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం,గరికిన చిన్న, పంచమర్తి శ్రీనివాసరావు, గుంటి మల్లికార్జున, గోలి సుబ్రహ్మణ్యం, ఆకురాతి రవీంద్ర, గరికిన బాలాజీ, మలిశెట్టి లక్ష్మయ్యా, బోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో చంద్రబాబుకు మద్దతుగా వినూత్న నిరసన

- బాబు కోసం నేను సైతం అంటూ నిరసనలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): తన 40 ఏళ్ల రాజకీయ జీవితాన్ని రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం అంకితం చేసిన చంద్రబాబు ఈ రోజు నిర్బంధంలో ఉండడంపై ప్రతి కుటుంబం ఎంతో ఆవేదన చెందుతోందని, ఆయన రాకకోసం వేయి కళ్లతో ఎదురు చూస్తోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అంతటా దసరా ఉత్సవాలు చేసు కుంటారు. అదే స్ఫూర్తితో చంద్రబాబు కూడా త్వరలో ఈ అక్రమ కేసులు, నిర్బంధాలను గెలిచి బయటకు రావాలని, ఆ రోజే రాష్ట్రానికి అసలైన దసరా వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. నాదెండ్ల మండలం గణపవరంలో శ్రీపతి అనే తెలుగుదేశం కార్యకర్త చంద్ర బాబుపై ప్రత్యేక అభిమానం చాటుకుంటూ చేపట్టిన వినూత్న నిరసనలో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంట్లో శుభకార్యం జరుగుతున్నప్పుడు ఇంటికి పెద్దదిక్కు లేకపోతే ఎంత బాధగా ఉంటుందో ఇవాళ ఏపీకే పెద్ద అయిన చంద్రబాబు ఈ పరిస్థితిలో ఉండటం కూడా అంతే బాధగా ఉందంటూ అరెస్టుపై వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళితే శనివారం గణపవరంలో కాట్రూ శ్రీపతి మనవరాలు శివజోషిత ఓణీల వేడుక జరిగింది. జోషిత కుటుంబసభ్యులు, తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి చంద్రబాబుకు మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని సంఘీభావం తెలిపారు. బాబు కోసం మేము సైతం అంటూ పెద్దఎత్తున నినదించారు. చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని ఆయనకు సంఘీభావంగా వినూత్నంగా నిరసన తెలిపినట్లు ప్రత్తిపాటి వెల్లడించారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా యువనేత సంజీవ్ పాదయాత్ర



కొత్తూరు (చైతన్యరథం) : వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై బనాయించిన అక్రమ కేసులకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు కుమారుడు యువనేత బండారు సంజీవ్ మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వెంట రాగా శనివారం కొత్తూరు సెంటర్ హనుమాన్ అలయం నుంచి చింతలూరు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం చింతలూరు వెంకటేశ్వర స్వామి ఆలయ సోపానాలను మోకాళ్ళ పై ఎక్కి శ్రీనివాసుని దర్శించుకుని చంద్రబాబు వెంటనే విడుదల కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతలూరు నూకాంబిక అమ్మవారిని సైతం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువ నాయకుడు సంజీవ్ మాట్లాడుతూ దుర్మార్గుడి పాలనలో మంచివారు సైతం జైలు పాలవుతారనడానికి నిదర్శనం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అని వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా విజనరీగా, ముందుచూపు ఉన్న నాయకుడిగా, అభివృద్ధికి మారుపేరుగా ఖ్యాతి గడించిన చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి సైకో జగన్ మానసిక ఆనందం పొందుతున్నాడని అయితే తమ నాయకుడు నీతికి, నిజాయితీకి నిలువెత్తురూపమని ప్రజలే చెబుతున్నారని ఆయన అన్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందింది అనడానికి సూచిక లైన రాజధాని నిర్మాణం కానీ, ఉద్యోగ కల్పన కానీ, మౌలిక సదుపాయాల కల్పన కానీ లేకుండా పరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి, సుపరిపాలన కుంటు పడిందని, ఏడాదికి ఐదు వేలు, పది వేలు బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయడం అనేది ఒక క్లర్క్ ఉద్యోగి కూడా చేయగలరని, రాష్ట్ర అభివృద్ధి, భావితరాల భవిష్యత్తు కోసం కృషి చేసేవాడే నిజమైన నాయకుడని సంజీవ్ వ్యాఖ్యానించారు. రాళ్లు రప్పలను సైతం అభివృద్ధి సౌధాలుగా మలిచిన చంద్రబాబు నాయుడు త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ,వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తారని సంజీవ్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో అశేష సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా బయటకు రావాలని కాంక్షిస్తూ 55వ డివిజన్ పరిధిలోని అమ్మవారి సన్నిధిలో పశ్చిమ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సుకాశి సరిత ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కసింకోట మల్లేశ్వరి, కొట్టేటి సరిత, ముర్రి అపర్ణ, కొసన లక్ష్మి, జానకి, కె.వరలక్ష్మి మరియు శివ పార్వతి పాల్గొన్నారు.

# గగన్ యాన్ సాకారం దిశగా ఇస్రో తొలి అడుగు

## టీవీ-డీ1 వాహకనౌక పరీక్ష విజయవంతం

శ్రీహరికోట: రోదసిలోకి సొంతంగా వ్యోమగాములను పంపేందుకు భారత్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గగన్ యాన్ సాకారం దిశగా తొలి అడుగు పడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా తలపెట్టిన కీలక 'టెస్ట్ వెహికిల్' అబార్ట్ మిషన్ (టీవీ-డీ1) వాహకనౌక పరీక్షను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శనివారం విజయవంతంగా పరీక్షించింది. ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరికోట నుంచి ఉదయం 10 గంటలకు సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.. ఆ తర్వాత రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్.. సురక్షితంగా పారాచూట్ల సాయంతో సముద్ర ఉపరితలంపై దిగింది.

**ప్రయోగం సాగిందిలా..**

రాకెట్ నింగిలోకి బయల్దేరాక ఇస్రో శాస్త్రవేత్తలు 'అబార్ట్ సంకేతాన్ని పంపారు. దీంతో రాకెట్ పైభాగంలో క్రూ ఎస్కేప్ వ్యవస్థకు సంబంధించిన ఘన ఇంధన మోటార్లు ప్రజ్వరిల్లాయి. దాదాపు 12 కిలోమీటర్ల ఎత్తులో.. క్రూ ఎస్కేప్ వ్యవస్థను రాకెట్ నుంచి వేరు చేశాయి. 17 కిలోమీటర్ల ఎత్తులో క్రూ ఎస్కేప్ మాడ్యూల్, క్రూ మాడ్యూల్ పరస్పరం విడిపోయాయి. ఆ తర్వాత డ్రోగ్ పారాచూట్లు విచ్చుకున్నాయి. సెకనుకు 8.5 మీటర్ల వేగంతో క్రూ మాడ్యూల్.. సురక్షితంగా బంగాళాఖాతంలో దిగింది.

**తొలుత స్వల్ప అంతరాయం...**

తొలుత టీవీ-1 ప్రయోగాన్ని ఉదయం 8 గంటలకు చేపట్టేందుకు ఇస్రో ప్రయత్నించింది. అయితే, సాంకేతిక లోపం తలెత్తడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేశారు. అనంతరం ఆ లోపాన్ని గుర్తించి సరిచేశారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు రెండోసారి ప్రయత్నించగా.. ఈ సన్నాహక పరీక్షను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది.

**ప్రయోగం విజయవంతమైంది: సోమనాథ్**

టీవీ-1 పరీక్షను విజయవంతంగా నిర్వహించడంతో ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. టీవీ-డీ1 మిషను విజయవంతంగా పరీక్షించాం. వ్యోమగాముల భద్రతకు సంబంధించిన వ్యవస్థ సమర్థతను దీని ద్వారా విశ్లేషించగలిగాం. తొలుత సాంకేతిక లోపం రాగానే వెంటనే గుర్తించాం. దాని సరిచేసి మళ్లీ ప్రయోగించాం. క్రూ మాడ్యూల్ సురక్షితంగా బంగాళాఖాతంలో దిగింది అని సోమనాథ్ వెల్లడించారు.

**ఏమిటీ పరీక్ష**

గగన్ యాన్లో భాగంగా ముగ్గురు వ్యోమగాములను నేల నుంచి 400 కిలో మీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి పంపాలన్నది ఇస్రో లక్ష్యం. మూడు రోజుల తర్వాత వారిని భూమికి తిరిగి రప్పిస్తుంది. 2025లో ఈ యాత్ర జరిగే అవకాశం ఉంది.

ఆ దిశగా కొన్ని కీలక పరిజ్ఞానాలపై కొన్నేళ్లుగా ఇస్రో కసరత్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని గగనతలంలో పరీక్షించనుంది. మొదటగా టీవీ-డీ1 పరీక్షను నిర్వహించింది. ఇందులో క్రూ ఎస్కేప్ సిస్టమ్ సమర్థత. రీ మాడ్యూల్ పనితీరు, వ్యోమనౌకను క్షేమంగా కిందకి తెచ్చే వ్యవస్థ పటిష్టతను ఈ సన్నాహక పరీక్షలో పరిశీలించారు. అలాగే సాగర జలాల్లో పడే క్రూ మాడ్యూల్ని సేకరించి, తీరానికి చేర్చే కసరత్తునూ ఇస్రో పరీక్షిస్తుంది.



**క్రూ ఎస్కేప్ వ్యవస్థ ఎందుకు?**

మానవసహిత వ్యోమనౌకతో నింగిలోకి బయలుదేరిన వెంటనే రాకెట్లో ఏదైనా లోపం ఉత్పన్నమైనప్పుడు వ్యోమగాముల ప్రాణాలు ప్రమాదంలో పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో.. వారు కూర్చొనే క్రూ మాడ్యూల్ను రాకెట్ నుంచి వేరు చేసి, సురక్షితంగా కిందకి తీసుకురావాలి. దీన్ని క్రూ ఎస్కేప్ సిస్టమ్ (సీఈఎస్) అంటారు. ఇది ఒకరకంగా 'ఎమర్జెన్సీ ఎగ్జిట్ అన్నమాట ఆ వ్యవస్థ సమర్థతను ఇప్పుడు పరీక్షించారు. క్రూ ఎస్కేప్ వ్యవస్థ చాలా చురుగ్గా, మెరుపు వేగంతో పనిచేయాలి. ఈ దిశగా క్రూ ఎస్కేప్ వ్యవస్థ కోసం 'క్విక్ రియాక్టింగ్ సాలిడ్ మోటార్లను ఇస్రో అభివృద్ధి చేసింది. ఇవి చాలా వేగంగా ప్రజ్వరిల్లి, అధిక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. మొత్తం ఐదు రకాల రాకెట్ మోటార్లు ఇందులో ఉంటాయి.




## రసాయన పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

- భయభ్రాంతులకు గురైన స్థానికులు



గ్రేటర్ నొయిడా: ఉత్తరప్రదేశ్లోని గ్రేటర్ నొయిడాలో శనివారంనాడు భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సూరజ్పుర పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే ఇండస్ట్రియల్ ఏరియాలోని ఒక రసాయనిక పరిశ్రమలో మంటలు చెలరేగి పెద్దఎత్తున ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు చుట్టుపక్కలకు వ్యాపించడంతో పరిసర ప్రంతాల్లోని ప్రజలు బెంబేలెత్తిపోయారు. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక అధికారులతో పాటు ఐదు అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. సమీప ఫ్యాక్టరీలలోని వారిని ఖాళీ చేయించి మంటలను అదుపులోనికి తెచ్చారు.కాగా, ఈ అగ్నిప్రమాదంలో ఇంతవరకూ ఎవరూ మరణించినట్టు సమాచారం లేదు. ప్రమాదానికి ఇతమిత్థమైన కారణం తెలియనప్పటికీ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక విచారణలో తెలుస్తోంది. సూరజ్పూర్ సైట్ సి ఇండస్ట్రియల్ ఏరియాలో ఈ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

## బీజేపి నుండి కాంగ్రెస్లో చేరిన సీనియర్ నేత



బెంగళూరు: బీజేపీ మాజీ ఎమ్మెల్యే పూర్ణిమ కాంగ్రెస్లో చేరారు. శుక్రవారం కేపీసీసీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం సిద్ధరామయ్య, డీసీఎం డీకే శివకుమార్ ఆమెను సాదరంగా స్వాగతించారు. పూర్ణిమతో పాటు భర్త శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నరసింహ నాయక్ కాంగ్రెస్ కండువాలు వేశారు. సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ పూర్ణిమ బాల్యం నుంచి కాంగ్రెసకు చెందినవారే అన్నారు. ఆమె తండ్రి ఎ.క్రిష్ణప్ప సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్?లో ఎన్నో పదవుల్లో కొనసాగారని తెలిపారు. కొన్ని కారణాలతో క్రిష్ణప్ప పార్టీని వీడారన్నారు. పూర్ణిమ కాంగ్రెస్లోకి రావడం సంతోషంగా ఉందన్నారు.

బీజేపీ మత రాజకీయాలు చేసే పార్టీ అన్నారు. డీకే శివకుమార్ మాట్లాడుతూ కలిసి రాజకీయాలు చేశామని, కొన్ని కారణాలతో వారు మరో పార్టీలోకి వెళ్లారన్నారు. పూర్ణిమ, శ్రీనివాస్ దంపతులను కాంగ్రెస్లో చేర్చుకునేందుకు సుదీర్ఘకాలంగా ప్రయత్నించానని, నేటితో సాధ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెసలో చేరేవారి జాబితా ఎక్కువగా ఉందని ప్రస్తుతం చెప్పలేనన్నారు.

## కాంగ్రెస్పై అఖిలేష్ యాదవ్ విమర్శలు



హర్దోయ్ (ఉత్తర్ప్రదేశ్): కాంగ్రెస్ పార్టీపై సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆగ్రహం చల్లారినట్లు లేదు. తాజాగా ఆయన ఆ పార్టీపై చేసిన విమర్శలు ఇండియా కూటమిలో తీవ్ర కల్లోలం రేపుతున్నాయి. తాము అధికారంలోకి వస్తే కులగణన చేపడతామంటున్న కాంగ్రెస్పార్టీకి ప్రస్తుతం వెనకబడిన కులాలు, తెగల మద్దతు లేదని అఖిలేష్ విమర్శించారు. వారి కులగణన చేపడతామంటున్న కాంగ్రెస్కు ఇప్పుడు ప్రజల మద్దతు లేదని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్లో కాంగ్రెస్ తో ఎస్పీ పొత్తు పెట్టుకోవాలని చూసింది. అయితే కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో అఖిలేష్ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఇప్పుడే తమకు మద్దతు ఇవ్వకుంటే.. 2024లో బీజేపీతో కలిసికట్టుగా ఎలా పోరాడతామని కాంగ్రెస్ ను ప్రశ్నించారు. తమకు మధ్యప్రదేశ్లో సీట్లు ఇవ్వకూడదని కాంగ్రెస్ భావిస్తే ముందే చెప్పాల్సి ఉండేదని పేర్కొన్నారు. తమకు 6 సీట్లు ఇవ్వడం గురించి ఆలోచిస్తామని కాంగ్రెస్ చెప్పినా.. అభ్యర్థులను ప్రకటించినప్పుడు తమ పార్టీ ప్రస్తావన తీసుకురాలేదని మండిపడ్డారు. మధ్యప్రదేశ్లో కూటమి లేదని ముందే తెలిస్తే.. అసలు ఇండియా కూటమితో కలిసేవాడినే కాదు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇలాగే వ్యవహరిస్తే వారితో ఎవరు నిలబడతారని ప్రశ్నించారు. ఈ విమర్శలతో అఖిలేష్ ఇండియా కూటమి నుంచి బయటకి వస్తాడా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎస్పీ, కాంగ్రెస్ మధ్య విభేదాలతో ఇండియా కూటమి భవిష్యత్తు అయోమయంలో పడినట్టైంది. ఇప్పటికే ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ద్వంద్వ వైఖరిపై భయపడుతున్న ఇండియా కూటమికి తాజా పరిణామాలు మరో తలనొప్పిగా మారాయి. తాము అధికారంలోకి వచ్చే రాష్ట్రాల్లో కుల గణనను నిర్వహిస్తామని కాంగ్రెస్ హామీ ఇస్తూ వస్తోంది. ఇటీవలే బీహార్ లోని నితీష్ సర్కార్ కులగణన నివేదిక బయటపెట్టింది. అదే బాటలో రాజస్థాన్ తదితర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఉన్నాయి.

## రష్యన్ యూట్యూబర్కు వేధింపులు..



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఓ ఫేమస్ రష్యన్ యూట్యూబంపై వేధింపుల ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్ గా మారింది. ఓ ఆకతాయి అమె వెంట పడి 'నువ్వు చాలా అందంగా ఉన్నావు..' అంటూ వేధింపులకు గురిచేశాడు. రష్యాకు చెందిన యువతి కోకో ఇన్ ఇండియా అనే యూట్యూబ్ ఛానల్ నడుపుతోంది. ఆమె ఇండియాలోని పలు ప్రాంతాలను సందర్శించి, వీడియోలు చేస్తూ తన యూట్యూబ్ ఛానల్ లో అప్ లోడ్ చేస్తుంటుంది. ఈ క్రమంలో అమె ఢిల్లీలోని సరోజినీ నగర్ మార్కెగ్ లో పర్యటించింది. అక్కడ యూట్యూబ్ లైవ్ ప్రారంభించింది. అమెను గమనించిన ఓ ఆకతాయిలు వెంట పడ్డారు. అందంగా ఉన్నావంటూ.. అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఒకరు మీ వీడియోలు తాను చూస్తూ ఉంటానని.. మీతో ఫ్రెండ్షిప్ చేయాలని ఉందంటూ మాట కలిపాడు. అతని ప్రవర్తనతో ఇబ్బందికి గురైన యూట్యూబర్ అతను అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానం ఇచ్చింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట్లో వైరల్ గా మారింది. వేధింపులకు గురి చేసిన యువకుడిపై నెటిజన్లు మండిపడుతున్నారు. అతని తరఫున రష్యన్ యూట్యూబర్ కు క్షమాపణలు చెబుతున్నారు. "భారతీయుడిగా అతని ప్రవర్తనకు నేను క్షమాపణలు కోరుతున్నాను" అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా. తాను సిగ్గుపడుతున్నానని, ఇలాంటి ఘటనలు జరుగుతుండటం బాధకరమని, యూట్యూబర్ ధైర్య సాహసాలకు నమస్కరిస్తున్నట్లు మరో నెటిజన్ కామెంట్ చేశాడు

# హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో 22 మంది జర్నలిస్టులు మృతి



అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ భారీ దాడిని ప్రారంభించినప్పటి నుండి కనీసం 22 మంది జర్నలిస్టులు మరణించారని న్యూయార్క్‌కు చెందిన లాభాపేక్షలేని జర్నలిస్టుల రక్షణ కమిటీ తెలిపింది.

యుద్ధం వేళ సాహసోపేతంగా న్యూస్ కవరేజీ చేస్తూ దాదాపు 22 మంది జర్నలిస్టులు అమరులయ్యారు. అక్టోబరు 7న ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు వీరంతా వేర్వేరు ఘటనల్లో, వేర్వేరు చోట్ల ప్రాణాలు కోల్పోయారు. ఈవివరాలను 'కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్' (సీపీజే) వెల్లడించింది. అమరులైన జర్నలిస్టులలో అత్యధికంగా 18 మంది పాలస్తీనియన్లు, ముగ్గురు ఇజ్రాయిలీలు, ఓ లెబనీస్ జర్నలిస్టు ఉన్నారు. 18 మంది పాలస్తీనియన్లు గాజా ప్రాంతంలో న్యూస్ కవరేజీ చేస్తుండగా చనిపోయారు. ఇజ్రాయెల్ ఆర్మీ జరిపిన వైమానిక దాడుల్లో పాలస్తీనా జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ చేసిన దాడుల్లో ఇద్దరు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోగా, 8 మంది జర్నలిస్టులు గాయపడ్డారు. మరో ముగ్గురి ఆచూకీ తెలియడం లేదు. జర్నలిస్టులు చేస్తున్న త్యాగాలను సీపీజే కొనియాడింది. జర్నలిస్టులపై దాడి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, ఇది కూడా యుద్ధ నేరమే అని ఆరోపించింది.

అక్టోబరు 7 - 20న పోరాటం ప్రారంభమైనప్పటి నుండి రెండు వైపులా మరణించిన 4,000 మందికిపైగా మరణించి ఉన్నారు," అని తెలిపింది. మంగళవారం గాజాలో ఒక ఆసుపత్రి పేలుడులో వందలాది




మంది మరణించారు. వారు వెళ్లారు." "గాజాలోని జర్నలిస్టులు ఇజ్రాయెల్ దళాల భూ దాడులు, విధ్వంసకర ఇజ్రాయెల్ వైమానిక దాడులు, కమ్యూనికేషన్‌లకు అంతరాయం కలిగించడం, విస్తృతంగా విద్యుత్తు అంతరాయం కారణంగా సంఘర్షణను కవర్ చేయడానికి ప్రయత్నించడం వలన ముఖ్యంగా అధిక నష్టాలను ఎదుర్కొంటారు.

## హమాస్ అధికార ప్రతినిధి హసన్ యూసఫ్ అరెస్ట్



హమాస్ మిలిటెంట్ సంస్థకు చెందిన అధికార ప్రతినిధి హసన్ యూసఫ్‌ను ఇజ్రాయెల్ దళాలు అరెస్టు చేశాయి. గురువారం వెస్ట్‌బ్యాంక్‌లో నిర్వహించిన దాడుల్లో అతడిని అదుపులోకి తీసుకొన్నాయి. హమాస్ కోసం పలు కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న ఆరోపణలపై అదుపులోకి తీసుకొన్నట్లు ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ ప్రకటించింది. పాలస్తీనాలో ప్రభావవంతమైన నేతల్లో యూసఫ్ ఒకరు. ప్రస్తుతం హమాస్ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడు. వెస్ట్‌బ్యాంక్ చట్టసభలో సభ్యుడు కూడా. వెస్ట్‌బ్యాంక్‌లో హమాస్‌కు చెందిన కీలకమైన 60 మంది సభ్యులను ఇజ్రాయెల్ బంధించింది. గతంలో యూసఫ్ దాదాపు 24 ఏళ్లు జైల్లోనే గడిపాడు. అంతర్జాతీయ మీడియాలో కూడా హమాస్ ప్రతినిధిగా అతడు తరచూ కనిపిస్తుంటాడు. ఇజ్రాయెల్ వాయుసేన దాడులు ఆపితే... హమాస్ 200 మంది బందీలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని ఇటీవల కెనడాకు చెందిన ది గ్లోబ్ అండ్ మెయిల్‌కు ఇతడే వెల్లడించాడు.

## గాజాలోకి ప్రవేశించిన సహాయ ట్రక్కులు



ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం చెలరేగిన తర్వాత తొలిసారిగా సాయంతో కూడిన ట్రక్కులు గాజాలోకి ప్రవేశించాయి. ట్రక్కులు రాఫా క్రాసింగ్‌ను దాటి ఈజిప్ట్ నుండి గాజాలోకి సరిహద్దులోకి ప్రవేశించాయి.

ఘర్షణ సమయంలో రఫా క్రాసింగ్ దెబ్బతింది. ఇది గాజాలో అవసరమైన మానవతా సహాయ సహాయాన్ని ఆలస్యం చేసింది. గాజాలోని ఆసుపత్రులకు వైద్య సామాగ్రి చేరేలా చూసేందుకు ఈజిప్ట్ మరియు పాలస్తీనా రెడ్ క్రెసెంట్ సొసైటీతో కలిసి పనిచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ట్రక్కులలో ఒకటి శవపేటికలతో లోడ్ చేయబడింది. మరికొందరు మందులు మరియు ఇతర సహాయ సామగ్రిని తీసుకువెళ్లారు. UN ఏజెన్సీ ప్రకారం, రఫా సరిహద్దు క్రాసింగ్ ద్వారా ప్రవేశించే సహాయక కాన్వాయ్ గాజాలో అవసరమైన మొత్తంలో "సముద్రంలో పడిపోయింది".

ఈజిప్ట్ నుండి దక్షిణ క్రాసింగ్ ద్వారా గాజాలోకి ఆహారం, నీరు మరియు ఔషధాలను తీసుకువెళుతున్న దాదాపు 20 ట్రక్కులను అనుమతించడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది, అయితే అవసరమైన తక్షణ సహాయాన్ని అందించడానికి కనీసం 100 అవసరమని UN పేర్కొంది. అంతకుముందు, హమాస్ రెండు వారాల క్రితం ఇజ్రాయెల్‌పై చేసిన పెద్ద ఆకస్మిక దాడి తరువాత మొదటి బందీలను విడుదల చేసింది.

## హమాస్ చెర నుంచి ఇద్దరు అమెరికన్లు విడుదల



తమ వద్ద బందీగా ఉన్న ఇద్దరు అమెరికన్లను హమాస్ మిలిటెంట్లు విడుదల చేశారు. మానవతాదృక్పథంతో ఈ ఇద్దర్నీ విడుదల చేసినట్లు ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. ఖతార్, ఈజిప్టులతో సంప్రదింపుల అనంతరం మానవతా కోణంలో భాగంగా అమెరికాకు చెందిన తల్లీకూతుళ్లను అల్ ఖస్సామ్ బ్రిగేడ్స్ విడుదల చేసినట్లు టెలిగ్రామ్‌లో పోస్టు చేసింది. అయితే వారిని ఎప్పుడు, ఎక్కడ విడుదల చేశారనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. చెర నుంచి విడుదలైన బందీలను జుడిత్ తై రానన్, ఆమె కుమార్తె నటాలీ శోషనా రానన్‌గా గుర్తించారు.

ఇద్దరు అమెరికన్ల విడుదలను ఇజ్రాయేల్ ప్రభుత్వం ధ్రువీకరించింది. మిలిటెంట్ల స్థావరం నుంచి విడుదలైన అనంతరం.. శుక్రవారం రాత్రి ఇరువురూ ఇజ్రాయేల్‌కు చేరుకున్నట్టు తెలిపింది. ఈ వార్తపై

### బైడెన్ హర్షం

హమాస్ చెరలో బందీలుగా ఉన్న తల్లీకూతుళ్ల విడుదలపై అమెరికా అధ్యక్షుడుజో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. మానవతా కోణంలో భాగంగా తల్లీకూతుళ్లను విడుదల చేసినట్లు హమాస్ ప్రకటించింది. తమ దేశంలో ఉన్న హమాస్ రాజకీయ కార్యాలయంతో అమెరికన్ల విడుదలపై సంప్రదింపులు జరిపిన ఖతర్‌కు బైడెన్ కృతజ్ఞతలు తెలిపారు.

అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.. చాలా హ్యాపీగా ఉందన్నారు. వారితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. బందీలను విడిపించేందుకు ఖతార్, ఈజిప్ట్‌తో కలిసి పని చేస్తున్నట్టు హమాస్ తెలిపింది. మరింత మందిని త్వరలోనే విడుదల చేసే అవకాశం ఉంది.

హమాస్ చెర నుంచి విడుదలైన తల్లీకూతుళ్లను గాజా సరిహద్దులో ఇజ్రాయెల్ రాయబారి కలుసుకున్నారు. వారి కుటుంబం వేచి చూస్తోన్న సెంట్రల్ ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరానికి తరలించారు. అక్టోబరు 7న ఇజ్రాయేల్-గాజా సరిహద్దు సమీపంలోని నహాల్ ఓజ్ కిబ్బుట్జ్ నుంచి ఇరువుర్నీ హమాస్ అపహరించింది. ఆ సమయంలో సెలవులపై ఇజ్రాయెల్‌లో ఉన్నట్లు సమాచారం.

చాలా మంది బందీల మాదిరిగానే రానాన్ కుటుంబం కూడా వారిని హమాస్ నుంచి విడిపించడం కోసం అంతర్జాతీయ ప్రచారాన్ని ప్రారంభించింది. తన తల్లి, సోదరి విడుదలపై నటాలీ సోదరుడు బెన్ రానన్ ఆనందం వ్యక్తం చేశారు. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీకి కృతజ్ఞతలు.. తమ వారి కోసం విడుదల కోసం చేసిన ప్రార్థనలు ఫలించాయి' అని తెలిపాడు.

## నాలుగేళ్ల తర్వాత పాక్‌లో అడుగుపెట్టిన నవాజ్ షరీఫ్



పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నాలుగేళ్ల తర్వాత ఇస్లామాబాద్ చేరుకున్నారు. దుబాయ్ నుంచి టేకాఫ్ అయిన తర్వాత నవాజ్ షరీఫ్ ప్రత్యేక విమానం ఇస్లామాబాద్ విమానాశ్రయంలో దిగింది. ఇక్కడ ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఆయనకు మద్దతుగా అభిమానులు నినాదాలు చేశారు. పాకిస్థాన్ వెళ్లే ముందు నవాజ్ షరీఫ్ విలేకరులతో కాసేపు మాట్లాడారు.. నాలుగేళ్ల తర్వాత పాకిస్థాన్ వెళ్తున్నాను, అల్లా ఆశీస్సులతో చాలా సంతోషంగా ఉన్నాను అన్నారు. నవాజ్ షరీఫ్ గత నాలుగేళ్లుగా ప్రవాస జీవితం గడుపుతున్నారు. అవినీతి కేసులో పాకిస్థాన్ సుప్రీంకోర్టు దోషిగా తేలడంతో 2019లో నవాజ్ షరీఫ్ దేశం విడిచి వెళ్లిపోయారు. ఆయన లేకపోవడంతో పాకిస్థాన్ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు రెండూ క్షీణించాయి. దీనిపై నవాజ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

పాకిస్థాన్‌లో రాజకీయ గందరగోళం నెలకొన్న తరుణంలో నవాజ్ షరీఫ్ తిరిగి వచ్చారు. అలాగే, పాకిస్థాన్ అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇస్లామాబాద్ నుంచి లాహోర్ చేరుకోనున్నారు. ఇక్కడ జరిగే బహిరంగ సభలో కూడా ప్రసంగించనున్నారు. ఫిబ్రవరి 2020లో నవాజ్ షరీఫ్‌ను పరారీలో ఉన్న వ్యక్తిగా ప్రకటించారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత పాకిస్థాన్‌కు తిరిగి వచ్చిన నవాజ్ షరీఫ్ ఇప్పుడు కొత్త రాజకీయ సమస్యలను ఎదుర్కోవాల్సి రావచ్చు. అయితే పాకిస్థాన్‌కు రాకముందు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యల పరిష్కారానికి తమ పార్టీ అన్ని విధాలా కృషి చేస్తుందని చెప్పారు.

## మూడు చైనా కంపెనీలపై అమెరికా ఆంక్షలు..



పాకిస్థాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి సంబంధించిన వస్తువులను సరఫరా చేస్తున్న చైనాకు చెందిన మూడు కంపెనీలపై అగ్రరాజ్యం అమెరికా ఉక్కుపాదం మోపింది. జనరల్ టెక్నాలజీ లిమిటెడ్, బీజింగ్ లువో లువో టెక్నాలజీ డెవలప్‌మెంట్ కో లిమిటెడ్, చెంగ్డూ యూటెక్ కాంపోజిట్ లిమిటెడ్‌లు మంజూరు చేయబడ్డాయి. ఈ మూడు కంపెనీలు పాకిస్థాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి సహాయం చేస్తున్నాయని అమెరికా విదేశాంగ శాఖ గుర్తించింది. ఈ మేరకు తమపై ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికా (అమెరికా) ఓ ప్రకటన విడుదల చేసింది.

బాలిస్టిక్ క్షిపణి రాకెట్ ఇంజన్లు, దహన చాంబర్ల ఉత్పత్తిలో ఉపయోగించే బ్రేజింగ్ మెటీరియల్‌ను సరఫరా చేసే సాధారణ సాంకేతికతను అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ గుర్తించింది. బీజింగ్ లువో లువో కంపెనీ సాలిడ్ ప్రొపెల్లెంట్ రాకెట్ మోటార్‌లలో ఉపయోగించే మాండ్రెల్స్, ఇతర యంత్రాలను సరఫరా చేయడానికి పని చేస్తుందని చెప్పబడింది. క్షిపణి వ్యవస్థలో ఉపయోగించే డి-గ్లాస్ ఫైబర్, క్వార్ట్జ్ ఫాబ్రిక్, హై సిలికా క్లాత్ వంటి మెటీరియల్‌లను 2019 నుండి చెంగ్డు యుటెక్ కంపెనీ సరఫరా చేస్తోందని వెల్లడైంది. ఇలాంటి ఉగ్రవాద కార్యకలాపాలు ఎక్కడ జరిగినా అమెరికా అండగా ఉంటుందని ఈ నిర్ణయం నిరూపిస్తోంది. సామూహిక విధ్వంసక ఆయుధాల విస్తరణ, పంపిణీ మరియు సేకరణ వంటివి. అయితే, అమెరికా చర్యలపై వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం ఇంకా స్పందించలేదు. ఆంక్షలు ఎదుర్కొంటున్న కంపెనీలు కూడా దీనిపై స్పందించలేదు.


ఒక్క ఆధారం కూడా లేకుండా
నిజాయితీని
నిర్బంధించి
43 రోజులు
అక్టోబర్ 21, 2023